

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 10 జనవరి 2026 18 పేజీలు


# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజ..



- గాల్లో కలుస్తున్న ప్రాణాలెన్నో..

- చైనా మాంజతో ప్రమాదం..



సూర్య మెట్‌పల్లి:-

ఒకప్పుడు పతంగుల పండుగొస్తుందంటే అందరూ సంతోషపడేవారు. కానీ ఇప్పుడు దానికితోడు భయం కూడా వెంటాడుతోంది. ఎందుకంటే గాలిపటాలు ఎగుర వేయడం సంబురమే అయినా, వాటికోసం ఉపయోగిస్తున్న చైనా మాంజా మనుషుల, జంతువుల, పక్షుల ప్రాణాలు తీస్తోంది. ఏటా ఎంతోమంది గాయపడుతున్నారు. అందుకే పిల్లలు పతంగీ కావాలంటే తల్లిదండ్రులు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కారణం గాలిపటాలతోపాటు మాంజా కావాలంటారు. ఇప్పించకుండా ఉందామంటే మారాం చేస్తుంటారు. పోనీ షాపుల్లో, మార్కెట్లో దొరకకుండానైనా ఉంటే, దొరకట్లేదని చెప్పడానికి వస్తుంది. కానీ ఎక్కడ చూసినా విచ్చల విడిగానో, సాటు మాటుగానో చైనా మాంజాను అమ్ముతూనే ఉంటారు.

## రేపు 'ఖని' కి మంత్రుల రాక

- రెండు పడుక గదుల ఇళ్ల పంపిణీ, ఇందిరమ్మ గృహాలకు ప్రొసీడింగ్స్, నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మంత్రుల రాక సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూర్య-గోదావరిఖని (వివరాలు లోపలి పేజిల్లో)

## మహిళల ఆరోగ్యంతోనే కుటుంబ అభివృద్ధి

- ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి
- అంగన్వాడిలో మెరుగైన సేవలు
- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజిల్లో)

## విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరం

- కసుర్బా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య మల్యాల (వివరాలు లోపలి పేజిల్లో)

## మాంజా దారం మెడకు చుట్టుకొని బాలునికి తీవ్ర గాయం

సూర్య మెట్‌పల్లి:-



చైనా మాంజా మెడకు చుట్టుకొని బాలుడి మెడ కట్ అయిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని దుబ్బవాడ కు చెందిన శ్రీహాస్ (4) ఇంటి బయట ఆడుకుంటూ ఉండగా అక్కడ కొందరు బాలురు గాలిపటం ఎగరవేస్తున్న క్రమంలో బాలుడి మెడకు చైనా మాంజా చుట్టుకొని తీవ్ర గాయం అయింది. గమనించిన బాలుడి కుటుంబ సభ్యులు నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు బాలుడి మెడ చుట్టూ 22 పైగా కుట్లు వేసి చికిత్స అందిస్తున్నారు. అధికారులు చైనా మాంజా నిషేధమని ప్రకటనలు, అవగాహన కల్పించిన పట్టణంలో చైనా మాంజా అమ్ముతున్నారని మున్సిపల్, పోలీస్ అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని బాలుడి తల్లిదండ్రులు, కాలనీ వాసులు కోరుతున్నారు.

## క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత

- క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం
- సీఎం కప్-2025 టార్చ్ ర్యాలీ ప్రారంభం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# ప్రాణాలను తీస్తున్న చైనా మాంజ..

**సూర్య మెట్‌పల్లి:-**

అంతెందుకు డిసెంబర్ 26, శనివారం కూడా మేడ్చల్ జిల్లా, కీసరలోని మల్లికార్జున్ నగర్లో చైనా మాంజాతో మెడకు తగిలి ఓ యువకుడి గొంతు కోసుకుపోయింది. ఇక ముందు దారుణాలెన్ని చూడాల్సి వస్తుందో మరి..!

**- గాల్లో కలుస్తున్న ప్రాణాలెన్నో..**

చైనా మాంజాతో ప్రతీ సంవత్సరం భారత దేశంలో ప్రమాదాలు, మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. రాష్ట్రం లోఎన్నో ఘటనలు జరిగాయి. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సమయంలో ఇవి మరింత ఎక్కువగా జరుగుతుంటాయి. 2020-2025 వేలాదిమంది చైనా మాంజావల్ల గాయపడ్డారు.

**- ఎందుకంత ప్రమాదకరం..?**

నిజానికి చైనా మాంజా మారణాయుధంతో సమానం.ఎందుకంటే అది ప్రాణాలు తీస్తుంది.



సింథటిక్ నైలాన్ లేదా ప్లాస్టిక్ తాడుతో తయారు చేసే ఈ గాలిపటాల దారాలకు తయారీ సమయంలో పొడి గాజు ముక్కలు,మెటల్ పౌడర్ లేదా ఇతర పదునైన రసాయనిక పదార్థాలతో కూడిన పూత పూస్తారు. దీంతో అది గట్టిగా, పదునుగా తయారవుతుంది. కత్తికంటే కూడా సులభంగా మానవుల, పక్షుల, జంతువుల ప్రాణాలు తీయగలదు. అంతేకాకుండా. మాంజా నాన్-బయోడిగ్రేడబుల్(కుళ్లిపోని)గా ఉండటం వల్ల పర్యావరణానికి కూడా హానికరం. సాధారణంగా గాలిపటాల పోటీల్లో ఇతరుల గాలిపటాలను కత్తిరించడానికి దీనిని ఉపయోగిస్తుంటారు. కానీ ఆ సందర్భంలో తెగిన మాంజా గాలిలో తేలుతూ లేదా చెట్లపై, తీగలపై, బిల్డింగులపై, రోడ్ల పై పడి మనుషులు,పక్షుల ప్రాణాలకు ప్రమాదంగా మారుతుంది. గొంతుకు, కాళ్లకు చుట్టుకొని ఏటా ఎన్నో పక్షులు మరణిస్తున్నాయి. చైనా మంజాపై ప్రభుత్వాలు నిషేధం విధించినప్పటికీ అమలు విషయంలో కఠినంగా వ్యవహరించడం లేదన్న విమర్శలున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ 2023, సెక్షన్ 223 ఎవరైనా మాంజా అమ్మినా, వాడినా రూ.5000 జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష కు అర్హులు కానీ అది అమలు కావడం లేదు.

# క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

క్రీడా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. చీఫ్ మినిస్టర్ కప్- 2025 టార్చ్ ర్యాలీ కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభమైంది. ఈ ర్యాలీని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. తెలంగాణ చౌక్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గతంలో క్రీడాకారులకు రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు ఉండేవి కావని అన్నారు. ఈ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నదని, క్రీడాకారులకు అవకాశాలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నదని తెలిపారు. ఫుట్బాల్ దిగ్గజం మిస్సితో ఫుట్బాల్ ఆడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల్లో, క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపారని తెలిపారు.రాష్ట్రం నుండి అనేక మంది క్రీడాకారులు ఒలంపిక్స్



స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపు చ్చుకొని క్రీడల్లో రాణి ంచాలని సూచించారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తోందని తెలిపారు. క్రీడా రంగానికి నిధులు వెచ్చిస్తూ క్రీడా సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడా రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించాలని అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కరీంనగర్ క్రీడాకారులు ఎన్నో మెడల్స్ సాధించారని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్తేజం కలుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, జిల్లా యువజన అధికారి రాంబాబు, జిల్లా ఒలంపిక్ అసోస యేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్,పడాల రాహుల్, సిద్ధారెడ్డి, యోగాసన సభ్యులు వీర్ల హనుమంత రావు, దండే ప్రియాంక,వేణుగోపాల్,ఒస్త్రట సెక్రెటరీ వేణు గోపాల్, శంకరయ్య,అలువల విష్ణు, సత్తినేని శ్రీనివాస్,ణుఁజు లు, అసోసియేషన్ సభ్యులు ,ప్రైవేట్ణ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోచ్ లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది..

## - రాష్ట్ర సంక్షమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - కొండగట్టు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ

**సూర్య మల్యాల**

మల్యాల మండలం ముత్యంపేట లోని కొండ గట్టులో ఇటీవల 31 మంది దుకాణాలు అగ్నికి ఆహుతి కావడంతో శుక్రవారం 31 మంది బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన 83 లక్షల 12 వేల విలువగల చెక్కులను రాష్ట్ర సంక్షమ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు చేసి సామాగ్రి తెచ్చుకున్న దుకాణాలు అగ్నికి ప్రమాదంలో సర్వం కోల్పోయిన దృష్టిని చూసి ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు ప్రమాద ఘటనను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జిల్లా అధికారుల ద్వార సమగ్ర నివేదిక సమర్పించమని తెలిపారు వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధితులను ఆదు కున్నందుకు ముఖ్యమంత్రి సహా యనిధి నుంచి 83 లక్షల12 వేల రూపాయలు విద్యుత్ సంస్థ నుంచి 29 లక్షలు డి ఆర్ డి ఓ ద్వారా 10 లక్షలు ఆర్థిక సాయం అందించడం సంతోషకర మన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితు లను ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలిచిందని భరోసా ఇచ్చారు మళ్లీ యథవిధిగా వ్యాపారం చేసుకోవాలని భరోసా కల్పించామని అన్నారు ప్రజల కష్టంలో తోడుంటానని ప్రభుత్వం ఏర్పడినప్పుడే చెప్పామని ఈ నీ నియోజక వర్గం ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రమాద ఘటన తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుకువెళ్లి జిల్లా నుంచి సమగ్ర నివేదిక సమర్పించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ డి ఆర్ డి ఓ రఘు వర్ధన్ ఎస్ ఈ సుదర్శన్ డి గంగారం తాహసిల్దార్ వసంత ఎంపీడీవో స్వాతి సర్పంచులు దార ఆదిరె డ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా కేసులో యువకుల అరెస్ట్

**సూర్య ధర్మపురి:**



గంజాయి రవాణా చేస్తున్న కేసులో ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మపురి ఎస్సై మహేష్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లో యువకుడు గంజాయితో వెళుతున్నాడనే సమాచారం మేరకు ధర్మపురి శివారులోని కమలాపూర్ రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా వెళుతున్న యువకుడిన అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతడి వద్ద 129 గ్రాముల గంజాయి దొరికినట్టు తెలిపారు. అతడు ధర్మారం మండలానికి చెందిన కూతాడి దుర్గాప్రసాద్ అని తాను మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకున్నానని తెలిపాడు. వెంకటేష్ నుఅదుపులోకి తీసుకొని విచారించగా తను మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తానని తెలిపినాడు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుడు మృతి

**సూర్య వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు సంపత్ అనారోగ్యానికి గురికాగా శుక్రవారం కుటుంబ సభ్యు లు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. కాగా చికిత్స పొందుతూ సంపత్ మృతి చెందాడు. గ్రామ ప్రజలు అతని ఆత్మకు శాంతి చేకూర్చాలనికోరుతున్నారు.



# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాలెండర్ విష్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్, వీర్ల కిషన్ రావు, సంతోష్, అనంతుల కాంతారావు, నాయకులు చంద పృథ్వి, తిరుమలయ్య, కూసరి అనిల్, ములసపు మహేష్, క్యాదాసు నవీన్, బిక్షపతి, సంకె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దుర్శేడ్ గ్రామం నుంచి కరీంనగర్ వైపు షైన్ మోటార్ సైకిల్‌పై వస్తున్న బొడ్డు శశికుమార్ (28), కిసాన్ నగర్ - కరీంనగర్ నివాసి, దుర్శేడ్ బస్టాప్ వద్ద ఆల్ఫోర్ బస్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వెనుక నుంచి ఢీకొనడంతో రోడ్డుపై పడిపోయాడు. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ శశికుమార్ తలపై బస్సు తొక్కించడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం అనంతరం బస్సును పక్కకు నిలిపి డ్రైవర్ పరార య్యాడు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి సిబ్బం దితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యు లను సముదా యించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంన గర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, చిన్న కుమార్తె ఉన్నట్టు పోలీసులు తెలిపారు. బస్సును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న డ్రైవర్ పంతంగి అనిల్‌ను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య, హుజూరాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోని పాత సూపర్ బజార్ ఏరియాలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సూపర్ బజార్ మూలమలుపు వద్ద రెండు ద్వి చక్ర వాహనాలు ఢీ కొనడంతో హుజురాబాద్ పట్టనానికి చెందిన వెంకటేష్ , తుమ్మనపల్లి గ్రామానికి చెందిన నివేశ్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరం

## - కసుర్బా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య మల్యాల**

పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మల్యాల మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా లేదా అని హాజరు పట్టి



కను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మధుసూదన్, డి.ఈ.వో. కె. రాము, ఎంఈఓ జయ సింహారావు ఎంపీడీవో స్వాతి కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవంతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజపై స్పెషల్ డ్రైవ్

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సూర్య మెట్‌పల్లి**

నిషేధిత చైనా మాంజ ను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరి రక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీలను, రిజిష్టర్లను పరిశీలించి, రికార్డులన్నీ తనఖీ చేశారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతా



లను ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. సంక్రాంతి పండగ సమయంలో చాలా మంది తమ స్వగ్రామాలకు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లడం వల్ల ఇండ్లు ఖాళీగా ఉండే అవకాశముందని, ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మలుచుకునే అవకాశముంటుందని కావున ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**- నిషేధిత చైనా మాంజా అమ్మకం, వినియోగంపై చట్ట ప్రకారం కఠిన చర్యలు**

ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ / సింథటిక్ దారాలు)ను విక్రయించినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, చైనా మాంజా విక్రయాలు, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మాంజా వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. నైలాన్,సింథటిక్ దారాలు పర్యావరణానికి, పక్షులకు, మనుషులకు తీవ్రమైన హానిని కలిగిస్తాయని, గతంలో అనేక ప్రమాదాలు, ప్రాణనష్టాలు సంభవించిన దృష్ట్యా జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా సంబంధిత సమాచారం ఉంటే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎస్పి వెంట డిఎస్పి రాములు,సి.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

**సూర్య పెగడపెల్లి**



మండలంలో పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. నంచర్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ తల్లి మల్లవ్వ, మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపీపి గంగ్ర వెంకట్రావు తండ్రి ముత్యంరావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట నాయకులు ఓరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, చాట్ల భాస్కర్, దికొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాటు వేసిన డిప్యూటీ కలెక్టర్

**సూర్య ధర్మపురి**



టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ లో డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయి జగిత్యాల జిల్లాలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కలెక్టర్ కుమారి కన్నం హరిణి శిక్షణలో భాగంగా శుక్రవారం మండలంలోని బూరుగుపల్లి, తిమ్మాపూర్ గ్రామంలోని వరి పొలాలను సందర్శించారు. అక్కడ వరి నాటు వేస్తున్న మహిళలతో కలిసి నాట్లు వేసి వాళ్ళ జీవనోపాధి, జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.పతంగులకు ఉపయోగించే మాంజా ధారమును ప్రభుత్వం నిషేధించింది దీని ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మాంజా దారం ఎవరు ఉపయోగించకూడదన్నారు.

# ప్రగతి ఉన్నత పాఠశాలలో రంగవల్లికల పోటీలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినులకు రంగవల్లికల పోటీలను ఏర్పాటు చేయగా, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం రంగు రంగుల రంగవల్లికలతో కళకళలాడింది. సంక్రాంతి పండుగకు సంబంధిం చిన సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థినులు వేసిన రంగ వల్లికలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందిం చడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,పండుగల ప్రాధాన్యతను తెలుసుకొని,మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. అనంతరం ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.

# సరస్వతి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గుల పోటీలలో పాల్గొని అందమైన రంగవల్లులు వేశారు. హరిదాసు వేషధారణ పలువురిని ఆకట్టుకొన్నది. భోగి మంటల చుట్టూ విద్యార్థులు తిరుగుతూ ఆట పాటలతో అలరించారు. గాలిపటాలను ఎగురవేస్తూ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏదులాపురం దయాకర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విద్యార్థులకు కొత్త వెలుగులు నింపే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ దులాపురం పద్మశ్రీ, ఉపాధ్యాయులు వేల్పుల లావణ్య, తోపారపురోజ, కుంట రమ్య, మంద సునీత, పాకళ్ళ సోనీ, మేడిపల్లి దివ్య రాణి, తోపారపు మమత, బెజ్జారపు రమ్య, రింకీ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి సంబురాలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు శుక్రవారం అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో సంక్రాంతి పండగ పర్వదినశీ జరుపుకొని ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బేమ్మలతో వాకిళ్ళు అలంకరించి హరిదాసుల, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరిం చుకొంటుందని,పతంగుల పోటీలు నిర్వహిస్తారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రకరకాల ముగ్గులు వేసి పాఠశాలలో సంక్రాంతి శోభ ను నింపారు. విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ చౌకి సుధా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## పెద్దపల్లి

శనివారం 10 జనవరి 2026




# జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో గోదావరిఖని, నీరుకుల్ల, గోలివాడలలో ఈనెల 28 నుండి 31 వరకు జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతరకు సంబంధించిన పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయాలని పెద్దపెల్లి అదనపు కలెక్టర్ డీ వేణు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో జాతర ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షంచారు. ఆయా ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపధ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్ర పర్చుట, స్నానాలు ఆచరించ డానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడా లని అన్నారు. గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బంది, 108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని, అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచిం చారు. ప్రతి ఒక్కరూ జాతర నిర్వహణలో విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై సన్ షైన్ విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ లెర్నింగ్ స్కూల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను తాము పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులు కూడా వాటిని పాటించేలా ప్రోత్సహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ, డ్రాగన్స్ కుంగ్-ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఆవార్డు గ్రహిత గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందంలుతో పాటు అశోక్ కానిస్టేబుల్, పాల్గొన్నారు. విద్యార్థులకు మంచి అవగాహన సదస్సు కల్పించినందుకు పాఠశాల కరెస్పాండెంట్ సయ్యద్ నసిర్ మరియు ఉపాధ్యాయుల బంధం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ఎన్ఈపి-2020ని రద్దు చేయాలని కోరుతూ ఏ ఎల్ జాక్ మిత్ర సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల విరామ సమయంలో నిరసన తెలిపారు. నిరసనలో తెలంగాణ రాష్ట్ర యూటిఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మణ్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు టెట్ పరీక్ష తప్పనిసరి పాస్ అవ్వాల్సిందే అని సుప్రీమ్ కోర్టు చెప్పడం వల్ల ఉపాధ్యాయులందరు భయందోళనలకు గురవుతున్నారని, వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అదేవిధంగా సి పి ఎస్ ను రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, పాఠశాలలను రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వాలు విరమించుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల, ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటుహక్కు కల్పించాలని కోరారు. విద్యారంగ సమస్యల సాధనకై ఉపాధ్యాయులు ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, షకీల్, భూమ్ రావ్, శ్రీవాణి, సీమ బేగం, ప్రేమలత, భవాని, సుప్రియలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిల్ల, శ్రీరాంపూర్ మూడవ అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం తల్లులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. సర్పంచులు బంగారి రమేష్, మిట్టపల్లి కొమురయ్య, ఉప సర్పంచ్‌లు గోలి సుధాకర్, ధర్మల రవి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు రజిత, వసంత, తల్లులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి శారద శుక్రవారం తెలిపారు. అన్ని పాఠశాలలో విధిగా సెలవులు ప్రకటించాలని సెలవు దినాల్లో ఎవరైనా పాఠశాల నడిపినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని సహాయ ఇంజనీర్ (ఆపరేషన్) ఎం.జగదీష్ తెలిపారు. 33 బై 11 కెవి పెద్దపల్లి టౌన్ సబ్ స్టేషన్ పరిధిలో గల శాంతినగర్, బస్టాండ్, అయ్యప్ప టెంపుల్, అమర్ నగర్, మసీద్ ఏరియా, తెనుగువాడా, హనుమాన్ నగర్, జెండా చౌరస్తా, చందపల్లిలో విద్యుత్ సరఫరకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వశ్రీరాంపూర్ జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, గ్రామ సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, పాల్గొని, విద్యార్థుల ముగ్గులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు బోగి మంటలతో ఆట పాటలతో అలరించారు.

## డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించినారు. ముగ్గుల పోటీలను ప్రిన్సిపల్ డాక్టర్ కే. లక్ష్మ నర్సయ్య ప్రారంభించారు. మీలో ఉన్న సృజనాత్మకతను ముగ్గుల ద్వారా తెలియజేయవచ్చని,తెలుగువారు తమ ఇళ్ళ ముందు పేడ మరియు ముగ్గులతో అలంకరించుకుంటారని ఇది మన తెలుగు వారి యొక్క శిష్ట సంప్రదాయమని ప్రిన్సిపల్ తెలిపారు. ముగ్గుల పోటీల నిర్వహణకు జడ్జీలుగా కళాశాలకు సంబంధించిన అధ్యాపకులు శ్రీలత, సునీతలు వ్యవహరించినారు. మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి కింద ఎంపిక చేసి గెలుపొందిన వారిని అభినందించారు.

## స్వచ్ఛ శుక్రవారంతో గ్రామాలన్ని శుభ్రం పరిశుభ్రం

**సూర్య ఎలిగేడు**



స్వచ్ఛ శుక్రవారంతో గ్రామాలన్ని శుభ్రం, పరిశుభ్రంగా మారుతున్నాయని ఆయా గ్రామాల సర్పంచ్ లు అన్నారు. మండలం లోని 12 గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆయా గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో ప్రతి గృహాలను పరిశీలించారు. తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా ఇచ్చి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మద్దెల రమాదేవి-సంపత్, ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి హరిబాబు, వార్డు సభ్యులు గుడికందుల చంద్రకళ, గొట్టె కవిత, అంగన్వాడి టీచర్ ఓదేశ్వరి, ఏఎన్ఎం అమృత, ఆశ వర్కర్ స్వరూపతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు లక్షల జీవిత బీమా చెక్కు అందజేత

**సూర్య ముత్తారం**



రెండు లక్షల జీవిత బీమా చెక్కు అందజేత. ముత్తారం మండలంలోని కేసనపల్లి గ్రామానికి చెందిన షేర్ విజయ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆర్థిక అక్షరస్యత కేంద్రం ద్వారా ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన జీవిత బీమా పథకం (రూ. 436) చేయించుకోవడంతో నామిని అయిన షేర్ రమేష్‌కు శుక్రవారం రోజున ఎస్బిఐ మేనేజర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల బీమా చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నరేన్, ఆర్థిక అక్షరాస్యత సిబ్బంది గట్టుస్వామి, వరుణ్ కుమార్, నరేష్ పాల్గొనడం జరిగింది.

# చెరువుల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి

**- ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లను కాపాడాలి - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**- చింతకుంట చెరువులో 22వేల చేప పిల్లల వదిలివేత**

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల ఉపాధి కోసం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు లో 22వేల చేప పిల్లలను వదిలారు. మోతే మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ని మర్యాద పూర్వకంగా కలవగా మహిళా సహకార సంఘం సభ్యులకు సంఘం ప్రొసీడింగ్ కాపీని అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల రక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందనీ, చెరువుల రక్షణలో మత్స్య సహకార సొసైటీల పాత్ర చాలా కీలకం అన్నారు. చెరువుల దగ్గర ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల ను కాపాడే బాధ్యత అందరి పై ఉందనీ, గొలుసు కట్టు చెరువుల ఆక్రమణతో నేడు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.



చెరువు కట్ట ప్రాంతంలో రైతులు కొంత భూమి విడిచి సాగు చేయాలి అప్పుడే కట్ట దెబ్బతినకుండా ఉంటుందన్నారు. హైదరాబాద్లో హైడ్రాతో రాష్ట్ర ప్రభుత్వం అక్రమార్కుల పని పడుతున్నారనీ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చెరువుల మీద పూర్తి హక్కులను గంగపుత్రులు ముదిరాజ్లకు కల్పించిందన్నారు.గంగ పుత్రుల రక్షణకు సేఫ్టీ జాకెట్లు, వ్యాపారానికి మోపెడ్లు, బోట్లు, టాటా ఏసిలు,వలలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. బీట్ బజార్ మార్కెట్ లో చేపల మార్కెట్ అభివృద్ధి చేయటం జరిగిందనీ త్వరలో ప్రారంభం అవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తం గా 89 మహిళా సహకార సంఘాలు ఉంటే జగిత్యాల లో 10 ఉన్నాయనీ, గంగ పుత్రులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. మార్కెటింగ్, ,మహిళా భాగస్వామ్యం ద్వారానే మత్స్యకారులు అధిక లాభాలు పొందడానికి అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వ సంక్షమ పథకాలకు ఈ ప్రభుత్వం ప్రతి నెల 6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తుంది అని సంక్షమ పథకాలను కొనసాగిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ ఏడి సురేష్ బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్లు బాలే శంకర్, మేక పద్మావతి పవన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,కార్యవర్గ సభ్యులు రాజేశం, మోతే నాయకులు జుంబర్తి శంకర్,ఆరుముల్ల శంకర్,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఆర్బిల ఐపీఓకు వ్యతిరేకంగా కరీంనగర్లో ధర్నా

**సూర్య కరీంనగర్**




ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్బీలు) ప్రతిపాదిత ప్రారంభ ప్రజా ఆఫర్ (ఐపీఓ)కు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు కరీంనగర్లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) రీజినల్ బిజినెస్ ఆఫీస్ ముందు బ్యాంకు సిబ్బంది ధర్నా నిర్వహించారు. వివిధ శాఖల మేనేజర్లు, యూనియన్ నాయకులు నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ పరిధిలోని శాఖల మేనేజర్లు, యూనియన్ నాయకులు తిరుపతి, రమేష్, ప్రవీణ్ రెడ్డి, సతీష్, శేఖర్, మెరుగు ప్రవీణ్, కిరణ్ ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు మరియు పెద్ద సంఖ్యలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఆర్ఆర్బీలను ఐపీఓ ద్వారా ప్రైవేటీకరణ దిశగా నడిపించడం గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, రైతులు, పేదలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు అందుతున్న బ్యాంకింగ్ సేవలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతతో గ్రామీణాభివృద్ధికి సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఆర్ఆర్బీలను లాభాపేక్ష సంస్థలుగా మార్చే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని, ఐపీఓ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని గ్రామీణ బ్యాంకుల స్వరూపం, స్వతంత్రతను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్కు వ్యతిరేకంగా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల మాస్ ధర్నా

**సూర్య కరీంనగర్**



వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు మాస్ ధర్నా నిర్వహించారు. NCCPA, FCPA పిలుపు మేరకు ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ బిల్లు-2025లో భాగంగా తీసుకొస్తున్న వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ ద్వారా పెన్షనర్లను విభజించి వారి హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 31 డిసెంబర్ 2025 నాటికి పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు పెన్షన్ పెరుగుదల నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు, పాత పెన్షన్ విధానం అమలు, కమ్యూటేషన్ కాలం తగ్గింపు, ఈపీఎస్ పెన్షన్ పెంపు వంటి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ జనరల్ మేనేజర్ పొన్నం అజయ్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టాప్రా, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి

**- నారోజు రాకేష్ చారి**

**సూర్య కరీంనగర్**



బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి నేడు హైదరాబాద్లో ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణాని కలిసి వినతి పత్రం సమర్పించారు. ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్కాలర్షిప్ టెస్టుల పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కనీసం 2026 విద్యా సంవత్సరం నుంచి అయినా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమల్లోకి తేవాలని నారోజు రాకేష్ చారి కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు బోయిని ప్రశాంత్, కరెంగల రవిగౌడ్, బండి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు

**- చేపట్టిన సర్పంచ్ మోయిజ్**

**సూర్య రామడుగు**



రామడుగుమండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ ఆలయం కు వెళ్లే వాగుపై ఉన్న బ్రిడ్జి గత వర్షాకాలం లో కొట్టుకుపోయింది. ఈ సమస్యను గౌడ సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఈ నెలలో సమ్మక్క సారక్క జాతర ఉత్సవం రానున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఎండిమొయిజ్ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. వెంటనే స్పందించి పనులు మొదలు పెట్టిన రామడుగు సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులందరికి గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వీణ-మోయిజ్ ఉప సర్పంచ్ పెండోట రాజు వార్డు సభ్యులు కర్ర శ్రీను-శ్రీలత, సిరిగిరి వెంకటేశం మేడారం అర్చన-అనిల్ నీలం అరుణ లక్ష్మణ్ రాగం స్వప్న రవి దాదా సాహెబ్ (ఆరిఫ్) మామిడి కుమార్ సామంతుల సుజాత తిరుపతి మామిడి దిలీప్ కుమార్ మామిడి శ్రవణ్ కరుపాకల నరేష్ చందా అనిల్ సిరికొండ సాయి తేజ పల్లవి కార్యదర్శి డి. శ్రీనివాస్ మాజీ ప్రజా ప్రతినిధులు గౌడ సంఘం పెద్దమనుషులు సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజమే లక్ష్యం...

**- దావన్ పథకంతో అవగాహన**

**సూర్య కరీంనగర్**



మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్లోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా 'దావన్ (డ్రగ్ అవేర్నెస్ అండ్ వెల్నెస్ నావిగేషన్) పథకం కింద ఈ కార్యక్రమం చేపట్టారు.సదస్సులో న్యాయవాదులు పెరుక రంగయ్య, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజ భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం, రవాణాతో ఎదురయ్యే కఠిన న్యాయపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రభుత్వ మానసిక వైద్యులు డా. ముద్దసాని పృథ్వి డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే తీవ్ర నష్టాలను వివరించారు. ఆరోగ్యకర జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంపర్ లక్కీడ్రా పేరుతో ఘరనా మోసం

**- కేసు నమోదు**

**సూర్య గంగాధర**




గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో మదీనా మటన్ సెంటర్ నిర్వాహకుడు మదీనా మటన్ సెంటర్ లక్కీ డ్రా పేరుతో ఘరనా మోసం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.గంగాధర ఎస్సై వంశీకృష్ణ వివరాల ప్రకారం లింగంపెల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సాదుల్లా తండ్రి వాలి మహమ్మద్ అను వ్యక్తి "మదీనా మటన్ సెంటర్ బంపర్ లక్కీ డ్రా" అను పేరుతో 100 రూపాయలు పెట్టి ఎవరైనా కూపన్ కొనుగోలు చేస్తే లక్కీ డ్రా పొందిన వారిలో మొదటి బహుమతి పొందిన వారికి కారు, రెండో బహుమతి పొందిన వారికి మేక, మూడవ బహుమతి పొందిన వారికి రిఫ్రిజిరేటర్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని, అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తు డబ్బులు సంపాదిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టెట్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య కరీంనగర్**



2010 కంటే ముందు సర్వీస్లో ఉన్న టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,జాతీయ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపుమేరకు యూఎస్పిసి ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల లోపు టెట్ తీర్ణత సాధించకుంటే స్వచ్ఛంద పదవి విరమణ చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ఉపాధ్యాయుల పాలిట శరాఘాతంగా మారిందన్నారు.30 నుండి 40 ఏళ్ల పాటు సేవలు అందించిన ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం షేర్ మార్కెట్లపై ఆధారపడ్డ ఆర్థిక భద్రత లేని నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతుందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎఫ్ఎసి హెచ్ఎం జలీల్, ఉపాధ్యాయులు పద్మ, పుష్పలత, శారద, సుధారాణి, షరీఫ్, వీరేందర్, సమత, పిడి కృష్ణ, లక్ష్మమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. విద్యాలయం లోని వంటగది స్టోర్ రూమ్ తరగతి గదులను పరిశీలించారు. స్టోర్స్ నిల్వలకు సంబంధించిన పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం ఇతర ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందిని ఆదేశిం చారు. పాఠశాల పరిసరాలు వంటగదిపరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పరిశు భ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో విద్యాలయం నిర్వహి స్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కేజీబీవీలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. ఫిర్యాదుల పెట్టెను పక డ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళా కానిస్టేబుల్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల పరిశీలన ఉంటుందనిఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యం గా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించా రు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ బోధించిన పాఠ్యాంశాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షలకు సంసిద్ధంగా కావాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి ఉన్నారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శుక్రవారం సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలల మైదా నాలను చక్కగా ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పలు పాఠ శాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో బాలికలు, మహిళా ఉపాధ్యా యురాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ ముగ్గుకు బహుమతులను పాఠశాల యాజమా న్యాలు అందజేశాయి. పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ వాతావరణం తలపించే విధంగా అలంకరణలు చేశారు. గుడిసే, గొబ్బె మ్మలు, బొమ్మల కొలువు, హరిదాసు వేషధార ణలు, సోది చెప్పే శోదమ్మ వేషధారణలు, బాలికల సాంప్రదాయ దుస్తులతో పాఠశాలల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో చేసే వంటకాల గురించి పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. భోగి మంటలు వేసి దాని చుట్టూ పిల్లలు, ఉపాధ్యా యులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాం డెంట్లు వి. వెంకటేశ్వర్లు, ఎం. ప్రసాద్, ఎం. నారాయణ రెడ్డి, పి. సతీష్, విన్సెంట్ జార్జి, కోటేశ్వర్ యాదవ్, పి. కిరణ్ కుమార్, పి. రవీందర్ రెడ్డి, శాజు థమస్, బి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- సింగాపూర్‌లో...**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామం లోని కిట్స్ ఇంజనీరింగ్, వివేఎస్ఆర్ డిగ్రీ కళా శాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థినీలు అందమైన ముగ్గులు వేశారు. గ్రామీణ సాంప్రదాయాలను సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేఎస్ఆర్ అధ్యాపకులు అజయ్, కోమల, తిరుపతి, సతీష్, గణేష్, హరీష్, భాస్కర్, రమాదేవి, రచన, సదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

**సూర్య, కరీంనగర్**



నగరంలోని పార మిత విద్యాసంస్థ లలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.వేడుకల్లో భాగంగా తల్లుల కోసం ముగ్గుల పోటీలు, తండ్రుల కోసం పతంగుల ఎగిరివేత పోటీలు నిర్వహించారు. బొమ్మల కొలువు, భోగి మంటలు, సంక్రాంతి పిండి వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి పండుగ విశిష్టతను చాటారు. పాఠశాల ప్రాంగణం రంగవల్లులు, గొబ్బెమ్మలతో సప్తవర్ణ శోభను సంతరించుకుంది.హరిదాసుల వేషధారణలో విద్యార్థుల కీర్తనలు, భోగిపళ్లు, చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు మాట్లాడుతూ సంక్రాంతి తెలుగువారి సంప్రదాయ పండుగగా ఐక్యత, ఆనందాన్ని పంచుతుందని అన్నారు. పారమిత పాఠ శాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొలను యాకొందర్ రెడ్డి జ్ఞాపకర్థం వారి కుటుంబ సభ్యులు డప్పు కళాకారులకు ధోతి, టవల్లు, టీషర్ట్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం డప్పు కళాకారులు మాట్లాడుతూ యాకొందర్ ఆత్మకు శాంతికి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కళాకారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వైభవాన్ని చాటిన అల్ఫోర్స్ ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్**



సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిద ర్శనమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ (వా6 క్యాంపస్), హై స్కూల్ క్యాంపస్, మంకమ్మతోట అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్, భగత్‌నగర్ అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలల్లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబ రాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ఆనం దాన్ని పంచడంతో పాటు పల్లె సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి తెలియజే స్తాయని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించే అలంకరణలు, ముగ్గులు, పిండివంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భగత్‌నగర్ క్యాంపస్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర వైభవాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సి పాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మాజీ కౌన్సిలర్ మృతి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ 7వార్డ్ మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం చికిత్స పొందుతూ మృతి చెందాడు గురువారం రాత్రి గడ్డి మందు తాగిన ఆయనను కుటుంబ సభ్యులు హనుమకొండలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు శుక్రవారం మధ్యాహ్నం జమ్మికుంటకు ఆయన మృతదేహాన్ని తీసుకొ చ్చారు. సారంగం మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు మాజీ ప్రజాప్రతి నిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వ రరావు ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## 'బెస్ట్ ప్రాక్టీసెస్ ఫర్ పవర్ యుటిలిటీస్'శిక్షణ కార్యక్రమం

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని TGNPDCL కార్యాలయం లో REC హైదరాబాద్ ఆధ్వర్యంలో "బెస్ట్ ప్రాక్టీ సెస్ ఫర్ పవర్ యుటిలిటీస్ అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జనవరి 7 నుంచి 9 వరకు నిర్వహించారు.ఈ శిక్షణ లో కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన ఏడీలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, లైన్ లాస్‌ను తగ్గించడం వంటి అంశాలపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సూప రింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్‌బాబు, సేఫ్టీ ఆఫీసర్ కె. ఉపేం దర్, డీఈ డి.జే. రాజ్యం, REC అసిస్టెంట్ మేనేజర్ శారో పాల్గొన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, రిటైర్డ్ డీఈ నాగేశ్వరరావు ట్రైనర్లుగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈ మునీందర్ సహా విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం కొత్త పల్లి గ్రామంలోని అంగన్వా డీ కేంద్రంలో శుక్రవారం సభ, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాలింతలు, గర్భిణీ మహిళలకు పోషకాహారం ప్రాముఖ్యత, మహిళా సాధికారత, ఐసీడీఎస్ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సరైన ఆహారం ఎంతో అవస రమని, తల్లులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వక్తలు సూచిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, మహిళా సాధికారత కేంద్ర ప్రతినిధి కవిత, ఆశా కార్యకర్తలు, అంగనవాడీ టీచర్ అరుంధతి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎస్ వి జె సి బాలికల కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలో గల ఎస్ వి జె సి బాలికల కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సం దర్భంగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమానికి న్యాయ నిర్ణేతగా మాజీ మున్సిపల్ కార్పొరేటర్ బండారి వేణు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వద్దూరి గంగరాజులు వ్యవహరించగా కార్య క్రమానికి ముఖ్య వక్తగా కళాశాల డైరెక్టర్, సెక్రటరీ మైపాల్ రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు ప్రతి పండగను కళాశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వాటి గొప్పతనాన్ని వారిదైనందిక జీవితంలో అలవర్చుకోవాలని, చదువుతోపాటు, ఉన్నతమైన క్రమశిక్షణ కలిగి జీవితాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళా శాల ఆవరణంలో వేసిన ముగ్గులు అద్భుతంగా ఉన్నాయని ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తున్నారని అందరు విజేతలే అని ఈ సందర్భంగా వారు కొని ఆడారు. ఆటపాటలతో అందమైన ముగ్గులతో కళాశాల ఆవరణం హోరెత్తె పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇది ఎంతో మనోల్లాసాన్ని ఇస్తుందని ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే ఉన్నత ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాజిరెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సి పాల్ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి వంగల, సింహాచలం హరికృష్ణ, వీరితోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి, వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య, కరీంనగర్**



ఆర్‌బిఎల్ బ్యాంక్ ఆధ్వర్యంలో శు క్రవారం కరీంనగర్ సాయినగర్ లోని సాయిబాబా దేవాలయం వద్ద కరీంనగర్ మున్సిపల్ కార్పో రేషన్ 65వ డివిజన్లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వాసాల అఖిల్, బొద్దు అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య, కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపు 850 మంది హిమగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్, బిపి, థైరాయిడ్, విటమిన్ డి, బి12, పరీక్షలు చేయించుకున్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే కుటుంబ అభివృద్ధి

**- ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి - అంగన్వాడిలో మెరుగైన సేవలు**

**- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అందువల్ల ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.బొమ్మకల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి అభివృద్ధి, తద్వారా కుటుంబ, గ్రామ అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధ్యమని అన్నారు. మహిళల సంక్ష మానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షలతో ముందస్తుగా క్యాన్సర్ కేసులు గుర్తించి చికిత్స అందించిన సంఘ టనలు కూడా ఉన్నాయని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ సంక్షమ పథకాల గురించి వివరిస్తున్నామని అన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారుఅంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువు తోపాటు పోషణ పై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. చదువు, ఆరోగ్యం పై శ్రద్ధ చూపే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడు తూ శుక్రవారం సభ ప్రారంభించినప్పటి నుండి మహిళల ఆరోగ్యం చాలా మెరుగైందని తెలి పారు. అనేకమంది రక్తహీనతను అధిగమిం చారని వివరించారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేరాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ పథ కాలు, ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. బొమ్మకల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఫిర్యాదుల పెట్టెను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైనా ఈ





ఫిర్యాదు పెట్టెలో తమ ఫిర్యాదును నిర్భయంగా వేయవచ్చని సూచించారు. మహిళా పోలీస్ ఆధ్వ ర్యంలో నిర్వహణ ఉంటుందని తెలిపారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవితా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ కేంద్రంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిలబస్ ప్రకారం దివ్యాంగులకు వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. దివ్యాంగుల మానసిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.బొమ్మకల్ కు చెందిన మహిళా కానిస్టేబుల్ జకినపల్లి హారికను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. బొమ్మకల్ అంగన్వాడీ కేంద్రంలో, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హారికకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హారికను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాల్లో, పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఇన్చార్జ్ డిడబ్ల్యుఓ సుగుణ, సిడిపిఓ సబిత, తహసీల్దార్ రాజేష్, వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఆర్పి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రేపు 'ఖని' కి మంత్రుల రాక

**- రెండు పడుక గదుల ఇళ్ల పంపిణీ, ఇందిరమ్మ గృహాలకు ప్రొసీడింగ్స్, నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ**

**- మంత్రుల రాక సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలో నిర్మాణం పూర్తి చేసుకున్న రెండు పడక గదుల ఇళ్ల పంపిణీతో పాటు ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు, నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం గోదావరిఖనికి రానున్నారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంత్రులు పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలో ఉన్న హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణాన్ని, సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షత్రస్థాయిలో కలెక్టర్ సందర్శించే అధికారులకు పాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర మంత్రులు ఆదివారం ప్రారంభిస్తారని, టూర్ షెడ్యూల్ త్వరలో ఖరారు అవుతుందని చెప్పారు. మంత్రుల పర్యటన సందర్భంగా గోదావరిఖని లోని జూనియర్ కళాశాల మైదానంలో 633 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు, 479 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థలం పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా హెలిపాడ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని పట్టణానికి సమీపంలో జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతరకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ, డీసీసీ పి.రామ్ రెడ్డి, ఆర్డీఓ గంగయ్య ఉన్నారు.

## కరీంనగర్‌కు 50 పడకల ఆయుష్ ఆసుపత్రి మంజూరు

**- రూ.15 కోట్లతో ఆయుష్ ఆసుపత్రికి కేంద్రం ఆమోదం**

**- రూ.7.5 కోట్ల నిధులు విడుదల**

**- ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో 50 పడకల ఆయుష్ (ఆయుర్వేదం, యోగానేచు రోపతి, యునాని, సిద్ధ, హెూమియోపతి) ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. మొత్తం రూ.15 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ తొలి విడతగా రూ.7.5 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు సాధ్యమైంది. ఆయుష్ సేవలపై ఉత్తర తెలంగాణ ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని కరీంనగర్‌లో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కేంద్ర ఆయుష్ శాఖ నిర్ణయించింది. స్థల ఎంపిక, ఆసుపత్రి నిర్మాణం, సిబ్బంది నియామక బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది.ఈ ఆయుష్ ఆసుపత్రి ద్వారా ఆయుర్వేదం, హెూమియోపతి, యోగా నేచురోపతి తదితర చికిత్సలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఉత్తర తెలంగాణలో సంప్రదాయ వైద్య సేవలకు కరీంనగర్ కేంద్రంగా మారనుంది.



## కరీంనగర్‌లో ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు

**- 750 సీసీ కెమెరాల ద్వారా లక్షలాది చలాన్లు**

**సూర్య కరీంనగర్ క్రైమ్**

నగరంలో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపు, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. కరీం ఉల్లాఖాన్ తెలిపారు. గడిచిన ఏడాది (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 750 అత్యాధునిక సీసీ కెమెరాల ద్వారా సిబ్బంది ప్రమేయం లేకుండానే ఆన్‌లైన్ విధానంలో భారీ సంఖ్యలో ట్రాఫిక్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో ట్రిపుల్ రైడింగ్ 68,484, హెల్మెట్ లేకుండా ప్రయాణం 59,426, రాంగ్ సైడ్ డ్రైవింగ్ 36,211, ఆన్ రోడ్ పార్కింగ్ 16,607, సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ 6,662, డ్రంక్ అండ్ డ్రైవ్ 3,242, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 3,148 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా యువత ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## సూర్య కథనానికి స్పందన

**- బాధ్యతలు చేపట్టిన ఆర్ఐ**

**సూర్య మల్లాపూర్**



పనులు కావాలంటే ప్రదక్షణలు చేయాల్సిందే' అనే శీర్షికణ తహశీల్దార్ కార్యాలయాన్ని వేదిస్తున్న సిబ్బంది కోరత పై నేటి దినపత్రిక సూర్య లో మంగళవారం ప్రచూరించిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. కోరుట్ల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రేగల అశోక్ కి పదోన్నతి కల్పిస్తూ మల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీ వున్న ఆర్ఐ-1 పోస్ట్ ని భర్తి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. కాగా ఆర్ఐ అశోక్ కుమార్ శు క్రవారం భాధ్యతలు స్వీకరించారు.

సూర్య ఎఫెక్ట్

# ఎయిర్‌టెల్ ఉద్యోగులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురు అరెస్ట్

## -గన్‌లు, కత్తులతో బెదిరింపులు - ఆయుధాలు స్వాధీనం

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సర్వీసులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తుపాకులు, కత్తులతో బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 6వ తేదీన కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరుతో కొంతమంది వ్యక్తులు ఎయిర్‌టెల్ ఉద్యోగులను వీడియో కాల్ ద్వారా తుపాకులు, కత్తులు చూపిస్తూ బెదిరించి, కోరుట్లలో వ్యాపారం చేయాలంటే రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భయాందోళనకు గురైన ఎయిర్‌టెల్ ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా రూ.30



వేలును పంపించారని ఎయిర్‌టెల్ డివిజనల్ డిస్ట్రిబ్యూటర్ దండ బోయిన అరుణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మార్త శివకుమార్, భోగ శ్రీనివాస్, అడ్డగట్ల సురేష్ అనే ముగ్గురిపై కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్టుపల్లి డీఎస్పీ ఏ. రాములు పర్యవేక్షణలో కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు, ఎస్సై ఎం. చిరంజీవి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిన్న సాయంత్రం నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక ఎయిర్ గన్ రైఫిల్, ఒక ఎయిర్ గన్ పిస్టల్, ఒక తల్వార్, మూడు కత్తులు మరియు వీడియో కాల్స్‌కు ఉపయోగించిన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఈరోజు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కోరుట్ల పట్టణంలో వ్యాపారస్తులు, రియల్టర్లు, రైస్ మిల్లర్స్‌ను బెదిరించి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుని రౌడీ షీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సీఐ బి. సురేష్ బాబు హెచ్చరించారు.

# LFS లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు అలాగే సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను పిల్లలు తమ ముగ్గుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం అవుతుంది. సంక్రాంతి మూడు రోజులపాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు .మొదటి రోజు భోగి రెండో రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ అని సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్,స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల అభ్యున్నతి కోసం పల్లెబాట

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ కళాశాల అభ్యున్నతి,విద్యార్థుల పెంపు కోసం పల్లెబాట పట్టారు ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం పట్టణ,గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో లెక్చరర్లు తిరుగుతూ ప్రభుత్వ కళాశాల లోని మౌలిక వసతులు వివరిస్తూ,కళాశాలలో నేర్పిస్తున్న ఎంసెట్, నీట్ శిక్షణ తరగతులు,విశాల క్రీడా మైదానం సద్వినియోగం చేసుకోవాలని కళాశాల అధ్యాపక బృందం పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. రాయికల్,మల్లాపూర్, కోరుట్ల మండలాల్లోని ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. కాగా ఈ నెల 20న కళాశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఉపన్యాసకులు చౌడారపు శ్రీనివాస్,రవీందర్,దేవేందర్, రాజమౌళి, రాజేశ్వర్,రహీం, గంగారెడ్డి,గంగాధర్, శ్రీనివాస్, నరేష్,రాజగోపాల్, రాజేంద్రప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య మేడిపల్లి/ భీమారం**



సంక్రాంతి పండుగ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక పిఎన్ఆర్ గార్డెన్ లో ఉమ్మడి మేడిపల్లి భీమారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం రోజు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలలో మేడిపల్లి, భీమారం రెండు మండలాల ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అందమైన రంగవల్లులు వేసిన మొదటి, రెండవ, మూడవ స్థానాలలో గెలుపొందిన ఆడపడుచులకు ఆకర్షణీయమైన బహు మతులు అందించడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యదులాపురం దయాకర్ తెలిపారు. పోటీలలో పాల్గొని ఆడపడుచులు 96660623 58,9381132125, 7997498740 ఫోన్ నెంబర్ల కు ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. న్యాయ నిర్ణేతలుగా మేడిపల్లి, భీమారం రెండు మండలాల ఎంపీడీవోలు అంజుమ, నీరజ లు వ్యవహరించనున్నారు. ముఖ్య అతిథులుగా మాడ శ్రీధర్ రెడ్డి మేడిపల్లి ఎస్సై పాల్గొంటారని తెలిపారు.

# మహిళా సాధికారితే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్

**సూర్య పెగడపల్లి**



మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని బతకపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం భాగంగా గ్రామపంచాయతీ కార్యాల యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముంజ మహేశ్వరి మాట్లాడుతూ మహిళా సంఘాల్లో లేని ప్రతి మహిళతో సహా 18 ఏళ్లు నిండిన అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన చీరలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల గౌరవం సాధికారతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ బాలుసాని శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, ఎలగొండ మోహన్, బాలుసాని అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల సుధీర్, బత్తిని చంద్రశేఖర్ గౌడ్ పరిష రాములు పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, జిపిఓ అల్తాఫ్, పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

## - ఏసిఎల్ సురేంద్ర కుమార్

**సూర్య జగిత్యాల**



పలు విభాగాలలో కార్మికులుగా పనిచేస్తున్న వారి పిల్లలకు కేంద్ర ప్రభుత్వం కార్మిక మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్నటువంటి ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేంద్ర కుమార్ తెలిపారు. దుకాణములు ,వాణిజ్య సముదాయాలు, కర్మాగారంలు, మోటారు రవాణా సంస్థలు, ధార్మిక సంస్థలు, సహకార సంస్థలు, ట్రస్టులలో పనిచేస్తున్న వారి పిల్లలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్,వృత్తి విద్యా కోర్సులు బీఎస్సీ. హార్టికల్చర్ అగ్రికల్చర్ వెటర్నరీ, నర్సింగ్, బీసీఏ, ఎంసీఏ, మెడిసిన్, బి బి ఏ, ఎం బి ఏ, ఎం ఎల్ టి, ఇతర అన్ని రకాల ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు ఈ స్కాలర్షిప్ లకు ఫిబ్రవరి 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు

**సూర్య మల్లాపూర్**




చైనా మాంజా విక్రయించిన.. వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె.రాజు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సంక్రాంతి పండగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రాణాంతకంగా మారిన నిషేధిత చైనా మాంజాను గాలిపటాల కు వినియోగించకూడదని సూచించారు. చైనా మంజా విక్రయించిన, ఎవరైనా వినియోగిస్తున్నట్లు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని తెలిపారు.

# అడవులను సంరక్షంచడం అందరి బాధ్యత

**సూర్య,రాయికల్**



మండలంలోని చింతలూరు గ్రామంలో అటవీ అధికారులు అగ్ని నుండి అడవిని రక్షంచాలని గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సెక్షన్ అధికారి ఎస్ కే విజయ్ కుమార్ మాట్లాడుతూ అడవిలో ఎక్కడైనా నిప్పు అంటుకుంటే పశువుల కాపరులు, గ్రామ ప్రజలు నిప్పును ఆర్పే ప్రయత్నం చేయాలని,అటవీ శాఖ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తద్వారా వెంటనే అగ్ని నుండి అడవిని తమ సిబ్బందితో వచ్చి అర్పుతామని తెలిపారు. నిప్పుతో అడవి దగ్ధమై ప్రకృతి వినాసానికి గురవుతుందని,అగ్ని నుండి అడవిని కాపాడే బాధ్యత మన అందరిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రత్నాకర్,బేస్ క్యాంపు సిబ్బంది,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,గ్రామస్తులు ముద్దం నారాయణ, అల్లాల అంజిత్,అల్లాల శంకర్,మట్ట గజం మధుకర్, మట్టగజం రాకేష్,మట్టగజం శంకర్,పిప్పరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో అక్షర శిక్షణ

**సూర్య,రాయికల్**




పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి పథకమైన యు ఎల్ ఎల్ ఏ ఎస్ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ,పట్టణ మహిళా స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు వ్రాయడం, చదవడం, నేర్చుకోవడం అమ్మకు అక్షరమాల కార్యక్రమం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అందరూ చదవడం,రాయడం నేర్చుకోవాలని,ఈ కార్యక్రమం నిర్దేశించిన పాఠ్యాంశాల వికాసం పుస్తకాలు సిలబస్ పూర్తి చేసుకుని తెలంగాణ ఓపెన్ స్కూలింగ్ సిస్టం ద్వారా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,ఏవో శ్రీనివాస్ గౌడ్,సాక్షర భారత్ కోఆర్డినేటర్ ప్రతాప్,డీఎంసీ సునీత, టీఎంసీ శరణ్య,శిక్షణ ఉపాధ్యాయులు మాధవి, స్రవంతి,లత,మెప్మా ఆర్పీలు,మహిళా సంఘ సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దాచారం హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, ఇల్లంతకుంట**

మండలం లోని దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన ముందస్తుగా సంక్రాంతి సంబరాలను జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, ఉపసర్పంచ్ కుడుముంజ అనిత విక్రం పాల్గొని సంక్రాంతి యొక్క భోగి సంక్రాంతి కనుమ పర్వదినాల విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు పాఠశాల ఆవరణను రంగు, రంగుల ముగ్గులతో అలంకరించారు. గాలిపటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తూముకు ఒట నరేందర్ రెడ్డి శ్రీను, ఆనంద్, శ్రీనివాస్, దావీద్, సురేష్, సంజీవ్, శ్రావణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి వార్డు సభ్యులు చందు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ చేస్తే చర్యలు.

## - జిల్లా ఉపవైద్యాధికారి. ఏం జైపాల్ రెడ్డి. - స్కానింగ్ సెంటర్ల తనిఖీ.

**సూర్య మెట్‌పల్లి:-**

స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ. స్కానింగ్ సెంటర్ల లైసెన్స్ రద్దు చేస్తామని. జిల్లా ఉప వైద్యాధికారి ఎం జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్ లు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ, మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని అన్నారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న



విధంగానే ఉన్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5వ తేదీ లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో ఒకే విధంగా ఉండాలన్నారు.లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా "ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు " లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి" అను ఫ్లెక్సీ బోర్డులు ఫోం బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేస్తే జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారికి జరిమానా, మూడు నెలల జైలు శిక్ష ఉంటుందని, వైద్యుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండీవర శ్యామ్,అచ్యుత రావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ సత్తా చూపిస్తాం

**సూర్య కరీంనగర్**



రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ సత్తా చాటుతుందని పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ స్పష్టం చేశారు. కరీంనగర్‌లోని ఫార్వర్డ్ బ్లాక్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 మంది కార్పొరేటర్లు గెలిచారని గుర్తు చేశారు. ఈసారి మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 2 కార్పొరేషన్లు, 9 మున్సిపాలిటీల్లో సింహం గుర్తుతో ఫార్వర్డ్ బ్లాక్ పోటీ చేస్తుందని చెప్పారు.పోటీ చేయదలచిన ఆశావహులు పార్టీ సభ్యత్వం తీసుకుని జిల్లా కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీ--ఫారమ్‌లు జిల్లా, రాష్ట్ర కమిటీల ఆమోదంతో జారీ చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు, యూత్ లీగ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వంట సిబ్బందికి వైద్య శిబిరం

**సూర్య జమ్మికుంట**




జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి విద్యా శాఖాధికార్ల ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ మండల విద్యా శాఖాధికారిణి హేమలత గార్ల ఆధ్వర్యంలో జమ్మికుంట గ్రామీణ పట్టణం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని అన్ని హాస్టల్స్ ల లోని వంట సిబ్బందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంనకు వచ్చిన సిబ్బందికి అసంక్రా మిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ సీజనల్ వ్యాధుల పై డాక్టర్ వరుణ అవగాహన కల్పించినారు. అనంతరం వంట సిబ్బందికి 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగినది. చేతుల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వంట సిబ్బందికి అవగాహన కల్పించనైనది. వంట గదిలో సామానుల నిల్వల గురించి అవగాహన కలిగి వుండాలని సిబ్బందికి సూచించనైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారిణులు డాక్టర్ వరుణ, డాక్టర్ చందన, డాక్టర్ మహెూన్నత పటేల్, మండల విద్యా శాఖాధికారి హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రాధ, మంజుల ఆశా కార్యకర్తలు వంట సిబ్బంది పాల్గొన్నారు

## ఎంఐఎం సెక్యులర్ పార్టీ

### - జిల్లాలో అత్యధిక స్థానాలే గోల్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎంను బలోపేతం చేసి అత్యధిక స్థానాలు సాధించడం లక్ష్యమని జగిత్యాల జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు కాజా లియాఖత్ అలీ మొహాసిన్ ప్రకటించారు. ఎంఐఎం పార్టీ సంపూర్ణ సెక్యులర్ సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న పార్టీ అని, ఆ పార్టీ పతాకం కింద జిల్లాలో సేవ చేసే అవకాశం కల్పించిన పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ, యాసర్ అర్ఫాత్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గులాం అహమ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో పార్టీ శక్తిని ప్రదర్శిస్తూ, అధిక సంఖ్యలో స్థానాలను గెలుచుకునేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేవలం కౌన్సిలర్ స్థానాలకే పరిమితం కాకుండా, మున్సిపల్ వాయిస్ చైర్మన్ పదవులు కూడా ఎంఐఎం ఖాతాలోకి వచ్చేలా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై గళమెత్తే పార్టీగా ఎంఐఎం నిలుస్తుందని, అభివృద్ధి, సమానత్వ, సేవలే తమ ప్రధాన లక్ష్యంగా ఉంటాయని స్పష్టం చేశారు కాజా లియాఖత్ అలీ మొహాసిన్. జిల్లాలో పార్టీని విస్తరించడమే కాదు, ప్రతి మున్సిపాలిటీలో గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుమెర్, మాజీ కౌన్సిలర్ రజి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "విన్నర్స్ లో"సంక్రాంతి"ఘనంగా ముందస్తు సంబరాలు...

**సూర్య రామడుగు**



విన్నర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల పాల్గొని పిల్లలకు భోగి పండ్లు వేసి పిల్లలందరికి పండగ ప్రాముఖ్యతను వివరించారు తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ గారు పాల్గొని పండగ ప్రాముఖ్యతతో పాటు భోగి మంటల దగ్గర పతంగిలు ఎగర వేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. పిల్లలు రంగవల్లులతో పతంగులతో ఆనందంగా వేడుకలు ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య ఎండపల్లి**




ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ముగ్గుల పోటీలు భోగి పళ్ళు పోయడం జరిగినది. హరిదాసు సంప్రదాయ వేషధారణలతో పిల్లలు అలరించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు హరిదాసు వేషధారణ పిల్లలకు బహుమతు లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మహేందర్ రెడ్డి దంపతులు, ప్రధానోపాధ్యాయురాలు రాజమణి,సూర్యకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా గుర్రం నర్సయ్య గౌడ్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా గుర్రం నర్సయ్య, ఉపాధ్యక్షులుగా జిడిగే సాయి కుమార్,గంగుల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్,సహాయ కార్యదర్శిగా ప్రశాంత్,కోశాధికారిగా మల్లేశం తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అనంతరం నర్సయ్య మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ఏకగ్రీవానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**సూర్య చందుర్తి**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్ పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్. ఐ. జే రమేష్ తెలిపారు.బ్లూ కోల్ట్ సిబ్బంది తమ విధులు నిర్వహిస్తున్న సమయంలో జోగాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి ని తరలిస్తున్న టిప్పర్ పట్టుకొని చందుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు నిలయం పిల్లలందరికీ సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించారు. భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులు పండుగ విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు వేదికగా మానవత్వం

### - బాధిత కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ చేయూత

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి, మత్తు పదార్థాల ట్రాఫికింగ్, షీ టీమ్స్,సైబర్ నేరాల నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సు మానవత్వానికి వేదికగా మారింది. కమాన్‌పూర్‌కు చెందిన కొంతం చందు (రామ్మూర్తి కుమారుడు) ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై, హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.వైద్య ఖర్చులు సుమారు రూ.10 లక్షల వరకు అవసరమని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కమాన్‌పూర్ హెల్పింగ్ హాండ్స్ ముందుకొచ్చి బాధిత కుటుంబానికి రూ.1,20,200 ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ మొత్తాన్ని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి చేతుల మీదుగా కొంతం అనితకు అందజేశారు. కష్ట సమయంలో అందిన ఈ సహాయం ప్రజల్లో హృదయాన్ని తాకుతూ, సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

## యువసేవ పురస్కార్- 2026 అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్**

జనవరి 12 న స్వామి వివేకానంద జయంతినీ పురస్కరించుకొని తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సామాజిక సేవలొ కృషి చేసిన వారికి "యువసేవ పురస్కర్ -2026 అవార్డు"లను ప్రధానశీ చేయడం జరుగుతుందని తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు తెలిపారు . కరీంనగర్ జిల్లాలో సామాజిక సేవ, విద్య , వైద్య, క్రీడా రంగాలలో కృషి చేసిన యువజన, స్వచ్ఛంద , మహిళా సంఘాల సభ్యులు 2025 వ సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలతొ ఈనెల జనవరి 10 వరకు పత్రిక క్లిప్పింగు లు , ఫోటోలు జత చేసి 37వ డివిజన్ మీకోసం మంకమ్మతోట కార్యాలయంలో సమర్పించాలని కొరారు. మరిన్ని వివరాలకు 8008499955, 9052641722 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కోర్టులు-పోలీస్‌ల సమన్వయంతో ప్రజలకు న్యాయం

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి



**సూర్య జగిత్యాల**

న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా న్యాయం అందించాలంటే కోర్టులు, పోలీస్ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. ఈ దిశగా జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కోర్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, కోర్టు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, వాటి పురోగతి, దర్యాప్తు నాణ్యత, చార్జ్‌షీట్‌లను సకాలంలో దాఖలు చేయడం, సమన్ల అమలు, నాన్ బెయిలబుల్ వారెంట్‌ల అమలు, సాక్షల హాజరు, ఫోరెన్సిక్ నివేదికలు వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కేసుల విచారణలో అనవసరమైన ఆలస్యం జరగకుండా



పోలీస్ అధికారులు, ప్రాసిక్యూషన్ విభాగం మరింత సమన్వయంతో పనిచేయాలని జిల్లా జడ్జి సూచించారు. కోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయడం, నోటీసులు, సమన్లను వేగవంతంగా అందించడం, కేసు డైరీలు, రికార్డులను సక్రమంగా నిర్వహించడం ద్వారా న్యాయ ప్రక్రియ మరింత సమర్థవంతంగా మారుతుందని ఆమె తెలిపారు. పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి, కేసుల్లో ఉన్న కక్షదారులను స్వయంగా కలసి రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని అవగాహన కల్పించిన ఫలితంగా మొత్తం 1051 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. కేసుల పరిష్కారంలో చక్కటి సేవలందించిన న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు జిల్లా జడ్జి నారాయణ, జగిత్యాల లీగల్ సెల్ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు, మేజిస్ట్రేట్ లు, శ్రీనిజ కొహిర్కార్,అరుణ్ కుమార్, పావని, నికిషా, డీఎస్పీలు రఘు చందర్, రాములు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అంతే మారుతి, పట్టణ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ సుధాకర్, జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవపట్నం మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలు

**- రోడ్డు భద్రతపై అవగాహన**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఎస్ఐ శేఖర్ రెడ్డి విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగం పెరిగిన కారణంగా సైబర్ నేరాల ముప్పు అధికంగా ఉందని ఆయన తెలిపారు. తెలియని లింకులు క్లిక్ చేయడం, అనవసర కాల్స్‌కు స్పందించడం వల్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటిఎం సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయకూడదని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్, ఇంటర్నెట్ వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని చెప్పారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మాంజా వినియోగం పూర్తిగా నిషేధించబడినదని, దాని వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్నదని ప్రజలు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తొగరు శ్రీనివాస్

**సూర్య జూలపల్లి**



మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచులు మండల కేంద్రంలో జరిగిన సమావేశం నిర్వహించుకుని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని మండల సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షురాలుగా,వడ్కాపూర్ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి,ప్రధాన కార్యదర్శిగా జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష, ఉపాధ్యక్షులుగా అబ్బాపూర్ సర్పంచ్ దండె వెంకటేశ్వర్లు,తెలుకుంట సర్పంచ్ నాంపెల్లి సంపత్ కుమార్,కీచులాటపల్లి సర్పంచ్ మెండే తిరుపతి, బాలరాజు పల్లె సర్పంచ్ కుంటూరి అంజమ్మ, సంయుక్త కార్యదర్శిగా కోనరావుపేట సర్పంచ్ నల్లనరేందర్ రెడ్డి,కుమ్మరికుంట సర్పంచ్ సూర ప్రభుదాస్, ముఖ్య సలహాదారులుగావెంకట్రావుపల్లె సర్పంచ్ మచ్చ అరుణ,నాగులపల్లి సర్పంచ్ పొలవేణి లత,కాచాపూర్ సర్పంచ్ పెంట కావేరి,చీమలపేట సర్పంచ్ లంక స్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల హక్కులు, నిధులు, సమస్యలపై సమిష్టిగా పోరాడతామని అన్నారు.గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని సభ్యులందరూ సమిష్టిగా కలిసి మండల అభివృద్ధిలో జిల్లాలో ప్రత్యేక స్థానం పొందుదామన్నారు.

## రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల సమస్యల పరిష్కారానికై చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం కు రెండవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు,ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ 2014 లో ఇల్లంతకుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ చేపట్టిన నిరాహార దీక్ష లో అప్పటి టి డి పి పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గాకొనసాగిన,ప్రస్తుత మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోని స్పందించిన ఎమ్మెల్యే ఉండి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మండల సమస్యలు పట్టించుకోకుండా విస్మరించడం సరైంది కాదన్నారు,వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఇల్లంతకుంట మండల రోడ్డు సమస్యలు పరిష్కరించాలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి, క్రీడాకారులకు మినీ స్టేడియం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రజల పక్షన నిరాహార దీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,బిఎస్పి జిల్లా నాయకులు ఏనుగుల లింగన్న,సీపీయం జిల్లా నాయకులు గరిగె రవి,బి ఆర్ ఏస్ నాయకులు చదువాల పర్శరాములు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు సావనపెల్లి రాములు, మంద ఆంజనేయులు,ఆయా గ్రామాల నాయకులు గరిగె శ్రీనివాస్,కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట సెస్ ఏఈ

**సూర్య బోయినపల్లి**



విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సెస్ ఏ ఈ ప్రశాంత్ అన్నారు. బోయినపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో సెస్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ ,ఏడి ఈ అనిల్ కుమార్, ఏ ఈ ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలం బాట కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పొలం బాట కార్యక్రమంలో లూజ్ లైన్లతో ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసేందుకు పొలం బట కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా లేదా అనే అభిప్రాయాలను తెలుసుకోవడానికి రైతు పొలం బాట ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు ప్రతి రైతు విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. సెస్ విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని తెలిపారు. వర్షాలు పడే సమయంలో విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టరాదని, సొంతంగా ప్రయోగాలు చేయరాదని సూచించారు. విద్యుత్ సమస్యలపై అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ , సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన మల్యాల విద్యార్థిని సైన్స్ ప్రాజెక్ట్

**సూర్య చందుర్తి**

కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మల్యాల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ముష్కం జాహ్నవి ప్రదర్శించిన హైడ్రాలిక్ ఫుల్ పంప్ జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనది. ఇట్టి ప్రాజెక్టు తయారీకి కృషిచేసిన పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఝాన్సీకి విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తరఫున అభినందనలు తెలిపారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకే సైకిళ్ళ పంపిణీ

**- బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ**

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని కోనరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బండి సంజయ్ అందించిన సైకిలు విద్యార్థులకు బడినీ మరింత దగ్గర చేసాయన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సర్కారు బడుల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ 20వేల సైకిలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికీ స్కూల్ ఫీజులు సైతం బండి సంజయ్ చెల్లించారని తెలిపారు. విద్యార్థులు బండి సంజయ్ గిఫ్ట్ కు బదులుగా ఉత్తమ ఫలితాలు సాధించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని అన్నారు. మండలంలో 300 సైకిలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండా వెంకటేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి సురేందర్ రావు,స్కూల్ హెచ్ఎం తిరుపతిరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్కం లావణ్య, ఎంఈఓ మురళి నాయక్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్,బిజెపి నాయకులు సురేష్ గౌడ్,గుండ శ్రీకాంత్, జలపతి, జెట్టి విజయ్, శ్రీనివాస్, అశ్వంత్ జశ్వంత్, విజయ్, అరుణ్ శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఇన్స్పైర్ మనాక్‌కు రాగినేడు విద్యార్థిని ఎంపిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం జెడ్పీ హెచ్ఎస్ రాగినేడు పాఠశాల విద్యార్థిని ఇల్లందుల శ్రీనిత్య రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మానాక్ అవార్డు విజేతగా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. తక్కువ ఖర్చుతో వరి కలుపు తీసే యంత్రం అనే వినూత్న ప్రాజెక్టుతో శ్రీనిత్య ఈ ఘనత సాధించింది. ఈ ప్రాజెక్టు వరి సాగులో రైతుల శ్రమను తగ్గించి, తక్కువ ఖర్చుతో కలుపు సమస్యకు పరిష్కారం అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. చిన్న, సన్నకారు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా శ్రీనిత్య అవార్డు స్వీకరించింది. ఈ ప్రాజెక్టుకు కాసం జగదీశ్వర్ రెడ్డి మార్గదర్శక ఉపాధ్యాయుడిగా సమర్థవంతంగా దిశానిర్దేశం చేశారు. ఆయన ప్రోత్సాహం, మార్గనిర్దేశం వల్ల ఈ ఆలోచన ఒక ప్రయోజనకరమైన నమూనాగా అభివృద్ధి చెందింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాట్ల అగయ్య విద్యార్థిని శ్రీనిత్య, మార్గదర్శక ఉపాధ్యాయుడు జగదీశ్వర్ రెడ్డిని శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హన్మంతు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థికి సర్పంచ్ సోమ కుమార్, ఉప సర్పంచ్ గుమ్మడి సోనీ విజయ్ శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**- పెంబట్ల సర్పంచ్ కోలపాక రాధ రాజు**

**సూర్య సారంగాపూర్**



గ్రామంలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని పెంబట్ల సర్పంచ్ కోలపాక రాధ రాజు పేర్కొన్నారు. సారంగా పూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధ రాజు మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీలు, సిసి రోడ్స్, ఇంకుడు గుంతలు, మహిళ సంఘ భవనము వంటి వాటి కొత్త పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, ఏ పీ ఎం చంద్రకళ, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, తెలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం చిరంజీవి, మంగళపల్లి లచ్చం, తోట మల్లయ్య, పత్రి లక్ష్మ, బొడ్డుపల్లి రాజేష్, పత్తి గంగు, సిసి రమేష్, వి వో ఏ లు,మరియు పంచాయతీ, గ్రామ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అడుగులు వేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13,14, 32,33 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇంది రమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు భూమి పూజ, శంకుస్థాపన చేసి ప్రొసిడింగ్ పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి



రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్లను కుటుంబంలోని మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను మోసం చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ హయాంలో సొంతింటి కళ నిజం చేస్తామని అన్నారు.కేవలం ఇందిరమ్మ ఇళ్లే కాకుండా, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనలో నియోజకవర్గంలో విప్లవత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ.ఈ, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మన్నెం పల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి యూనిఫాంలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, పౌష్టికాహారాన్ని ఎక్కువగా తీసుకుని బలంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్, పంచాయతీ కార్యదర్శి ఎండీ అమీర్, వార్డు సభ్యులు గుంటి రామచంద్రం, సుధగోని పర్శరాములు, ధరిపెల్లి రమ్యశ్రీ, సుధాగోని అనూష, బొజ్జ శ్రీను, పోతుగంటి రమేష్, ఆశావర్కర్లు రజిత, శైలజ, రేషన్ డీలర్ సౌజన్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా శుక్రవారం సభ

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని చిన్న ఆచంపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శు క్ర వారం సభను కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సేవకులు గుడి రజనీ - ప్రవీణ్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఏలే స్వప్న , టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గర్భవతులు, బాలింతలు , మహిళా లు హాజరు కావటం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ఏలే స్వప్న గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పోషకహారం గురించి జాగ్రత్తలు తెలియజేశారు.

## రాజారాం పల్లి లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ఎండపల్లి సూర్య**



మండలంలోనీ రాజారంపల్లి కూడలి వద్ద వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లు వాహనాలు నడిపితే యజమాను లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ కానిస్టేబుల్ రత్నసాగర్ నరేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## అడవికి నిప్పంటిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఓగులాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రత్నమ్మ**

**సూర్య మల్యాల**



అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా గ్రామస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని ఓగులాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రత్నమ్మ అన్నారు శుక్రవారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు అగ్ని ప్రమాదాలు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు అడవికి నిప్పు అంటిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో మద్దుట్ల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహమ్మద్ వసీముద్దీన్ సర్పంచ్ గ్యాదం కుమార్ఉప సర్పంచ్ మల్లేష్ రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిడిఎన్ నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**



రామాంజనేయ స్వామి ఆలయం వెల్గటూర్ నందు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో వెల్గటూర్,ఎండపల్లి ఉమ్మడి మండలాల డిడిఎన్ అధ్యక్షులు పాల్గొన్నారు, ముందుగా అర్చకుల పరిచయ కార్యక్రమం నిర్వహించి తరువాత నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి గంగు ఉపేంద్ర శర్మ సన్మానించారు,,అనంతరం అర్చకుల సంక్షమం అవసరాల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు,నూతన పాలక వర్గాన్ని ఆశీర్వదించారు, అనంతరం గంగు ఉపేంద్ర శర్మ ను నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు సన్మానించారు.

## పోలింగ్ కేంద్రాన్ని మార్చాలని కమిషనర్ కు వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు పోలింగ్ కేంద్రాన్ని స్థానిక ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో కానీ మున్సిపల్ కేంద్రంలో గాని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆరవ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం వలన ఆరవ వార్డు ప్రజలకు,ఓటర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని,వృద్ధులు వికలాం గులు పోలింగ్ కేంద్రం కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రానున్న స్థానిక ఎన్నికలు ఆరవ వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాలలో గాని, మున్సిపల్ కార్యాలయంలో గాని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, కాలనీ నాయకులు నాగేందర్, వెంకటరమణ,అయిత నరేందర్,సురేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షమ సంఘం కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ఉద్యోగుల సంక్షమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. అనంతరం జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరిగింది అధ్యక్షులుగా డా.మెట్టు దాసు, ప్రధాన కార్యదర్శిగా సంఘ రత్నాకర్, కోశాధికారిగా కోల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిలుగా పొట్టవతిని శాంత, గుమ్ముల తిరుపతి, ఉపాధ్యక్షులుగా అంకం పద్మ, వెంగళ దాస్ గంగాధర్ లను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెట్టు దాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని తనపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడుగా భారీ మెజారిటీతో గెలుపించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బి. ఫార్మసీ 7వ, 8వ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు విడుదల

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బి. ఫార్మసీ కోర్సు చదువుతున్న విద్యార్థుల 7వ, 8వ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువులను విశ్వవిద్యాలయం ప్రకటించింది. జనవరి--ఫిబ్రవరి 2026లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ఫీజును 19-01-2026 లోపు చెల్లించవచ్చని, ఆలస్య రుసుము రూ.300తో 21-01-2026 వరకు అవకాశం కల్పించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ తెలిపారు.ఎల్.ఎల్.బి. 1వ, 3వ సెమిస్టర్ పరీక్ష ఫీజు నిర్ధారణ శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని ఎల్.ఎల్.బి. 1వ, 3వ సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజును 17-01-2026 లోపు చెల్లించాలని సూచించారు. రూ.300 ఆలస్య రుసుముతో 20-01-2026 వరకు అవకాశం ఉందన్నారు. పరీక్షలు జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పీజీ 3వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షల షెడ్యూల్ విడుదల శాతవాహన విశ్వవిద్యాల యం పరిధిలోని అన్ని కళాశాలల్లో పీజీ మూడవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షల తేదీలను విడుదల చేశారు. ఎం.సి.ఏ., ఎం.బి.ఏ. 3వ సెమిస్టర్ పరీక్షలు 21-01-2026 నుండి 02-02-2026 వరకు ఎం.ఎస్సి., ఎం.కాం., ఎం.ఏ. కోర్సుల 3వ సెమిస్టర్ పరీక్షలు 21-01-2026 నుండి 31-01-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా లేదా సంబంధిత కళాశాలలను సంప్రదించవలసిందిగా పరీక్షల నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ సూచించారు.



## పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.28 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అదే డివిజన్ లో మరో రోడ్డుకు 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి 52 డివిజన్ విద్యాధరి స్కూల్ పక్కన 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 37 డివిజన్ గాయత్రి నగర్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 5 లక్షలతో శుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ పక్క రోడ్డు ఫార్మేషన్ కు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,మాజీ కార్పొరేటర్లు ఆర్ష మల్లేశం,సరిల్ల ప్రసాద్,గంట కళ్యాణి శ్రీనివాస్,ముల్కల కవిత,దండి రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో ముందుగా భోగిమంటలు పాఠశాల డైరెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో వెలిగించారు. అనంతరం చిన్నారు లకు భోగి పండ్లు పోస్తూ, విద్యార్థులను దీవించారు.పాఠశాల ఆవరణలో పల్లెటూరు వాతావరణం తలపించేలా కర్రలు,గడ్డితో చేసిన గుడిసె, నాగలి,ఎడ్ల బండి, బసవన్నలు, వివిధ రకాలైన ముగ్గులు అలంకరణలతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ రకాలైన వేషధారణలో వచ్చి చూప ర్లను అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు, ప్రిన్సిపల్ జే వేణుగోపాలరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

## - ఓసి జేఏసీ నేతలు కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మహంకాళి రాజన్నలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11నవరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభవిజయవంతం చేయడానికి గాను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓసి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల టౌన్ హాల్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్, మార్కెట్, పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తా, యావర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయ



కులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, కో కన్వీనర్లు కోప్పెర వెంకట్ రెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మలు ప్రసంగిస్తూ...ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. మోటారు సైకిల్ ర్యాలీలో నాయకులు మోతే ఉమాపతి శర్మ,ఎన్నం రాంరెడ్డి, గడ్డం లక్ష్మరెడ్డి, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి,ఉత్తూరి గంగాధర్, అయిల్నేని స్వప్న,సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నూనె శ్రీనివాస్, కరండ్ల మహేష్, బొల్లం పాపన్న, యాంసాని శ్రీనివాస్, సంతోష్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా మాత ఆలయంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను 108శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ఆలయ ఫౌండర్ చెల్లం స్వరూప సత్తయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆలయానికి ఆహ్వానించినారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి, వేద బ్రాహ్మనులచే ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదాలు అందించి, ఆలయ ట్రస్టీ, చైర్పర్సన్ చెల్లం స్వరూప సత్తయ్యలు కండువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దన పల్లి మల్లేశం,కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, వాసం రఘు కుమార్,కట్కూరి సంతోష్లు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో అభిప్రాయాలు...

**- శుక్రవారం సభ**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ ఆధ్వర్యంలో అభిప్రాయాలు... శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి నెల ఖచ్చితంగా బరువు కొలుచుకోవాలని సూచించారు. అంగన్ వాడి, ఆరోగ్య శాఖ ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని ఉప సర్పంచ్ భరోసా ఇచ్చారు. పల్లె దవాఖాన డాక్టర్ మనో చిత్ర ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. విలేజ్ సెక్రటరీ అజయ్ కుమార్ కార్యక్రమ వివరాలు తెలియజేశారు. ఈ సభలో వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సూచనలు స్వీకరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య వీర్నపల్లి**

గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ రాకేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లాస్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవి, ప్రేమ్ సాగర్, బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.



## గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం తప్పనిసరి

**- సూపర్ వైజర్ అరుణ**

**సూర్య, శంకరపట్నం**



గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం తప్పనిసరి అని సూపర్ వైజర్ అరుణ తెలిపారు. శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి అంగన్ వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొయ్యడ రజిత, డాక్టర్ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలను తప్పనిసరిగా అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్ వాడి ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ సురేష్ 'ఆరోగ్య మహిళా' కార్యక్రమం ద్వారా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అనుబంధ పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ సభలో పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ ప్రణీత, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్లు శోభ, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన పొందారు.

## ఎస్సారెస్పీ కాలువలో పిచ్చి మొక్కల తొలగింపు

**సూర్య,ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో శుక్రవారం గ్రామం మధ్యలో ఉన్నటువంటి ఎస్సారెస్పీ కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి పరిశుభ్రమైన వాతావరణానికి ఆటంకంగా మారుతుందని గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలుసుకున్న సర్పంచ్ ఆవుల మమత తిరుపతి జెసిబి తో పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామం మధ్యలో ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా గ్రామంలోని ప్రజలు చెత్తాచెదారం వాడి పడేసిన వస్తువులు ఈ కెనాల్‌లో వేయకూడదని పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామ ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతు రవి, కాంగ్రెస్ నాయకులు గుండ సది, వార్డు మెంబర్లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ప్రారంభమైన మొదటి గ్రామ సభ

**సూర్య ముత్తారం**

ముత్తారంలో ప్రారంభమైన మొదటి గ్రామ సభ. సర్పంచ్ స్థానిక సంస్థల ఎలక్షన్స్ జరిగిన తర్వాత ముత్తారం మండల కేంద్రమైన ముత్తారం గ్రామపంచాయతీలో సర్పంచ్ సుధాటి రవీందర్ రావు అధ్యక్షతన మొదటి గ్రామ సభ ఏర్పాటు చేశారు. మిషన్ భగీరథ పనుల వల్ల గ్రామంలోని సిసి రోడ్లను తవ్వడంతో గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తీర్మానం చేశారు. వీధి దీపాల గురించి, తాగునీటి సమస్యలపై ప్రత్యేక చర్చ చేసి గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి చూపించారు.



గ్రామంలో కోతులు, కుక్కల బెడదను తొలగించుటకు గ్రామ ప్రజలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు గ్రామసభ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి జి. నరేష్, వార్డు సభ్యులు ఐద రమేష్, కుక్కల చంద్రమౌళి, మొగిలి ప్రశాంత్ యాదవ్, పింగళి సురేందర్ రెడ్డి, మల్యాల లక్ష్మీ దేవేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి రామగుండం ఏరియా-1 లో పర్యటించిన డైరెక్టర్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ఈఅండ్ఎం) మోకాళ్ల తిరుమలరావు శుక్రవారం రామగుండం ఏరియా-1 లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పని స్థలాల్లో కార్మికులు జాగ్రత్తగా వ్యవహరించాలని, బొగ్గు ఉత్పత్తి లో కార్మికుల భాగస్వామ్యం, భద్రత, సంక్షమం గురించి వివరించారు. అనంతరం వర్క్ షాప్ అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు డైరెక్టర్‌ను సన్మానించారు. డైరెక్టర్ వెంట ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఎస్ఓటు డైరెక్టర్ (ఈఅండ్ఎం) విజయ్ శేఖర్ బాబు, ఏజిఎం రామ్మోహన్, డిజిఎంజితేందర్ సింగ్ ఉన్నారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్.పి కి వెళ్ళి కార్మికులతో మాట్లాడారు. అత్యధికంగా 135 రేక్ లను పంపడాన్ని అభినందించారు. అనంతరం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. తదుపరి టిటిసి ని పరిశీలించి హెచ్ఇఎంఎం సిమ్యులేటర్‌లను తనిఖీ చేశారు.

## నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన

**సూర్య, హుజురాబాద్**



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోన్నత ఉపాధ్యాయులకు సైతం ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. పాఠశాలల విలీనం, మూసివేతను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటి ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. తిరుమల, ఆసియా, వేల్పుల రత్నం, మ్యాక రాములు, సదానందం, మారుతి ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా 'ఫుడ్ టెస్ట కార్యక్రమం

**- విద్యార్థులకు పోషకాహార అవగాహన**

**సూర్య, వీణవంక**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఫుడ్ టెస్ట కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయ బృందంతో కలిసి ప్రజా ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించడంతో పాటు, పోషకాహారం ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను చూసి అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కిషన్, సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్, ఫసి యొద్దీన్, వార్డు సభ్యులు రూప సాగర్, సునీత శ్రీధర్, ఎల్కపల్లి లక్ష్మణ్, రఘువరన్, సోహెల్, జయ రాజు, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమ క్షంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. గ్రామంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# జాతి వైరం వీడి... స్నేహ గీతం పాడి

## - వల్భాపూర్‌లో కోతి కుక్క అపురూప మైత్రి...!



సూర్య, వీణవంక:

"లోకంలో జంతువుల మధ్య వైరం సహజం... ముఖ్యంగా కోతి, కుక్క కనిపిస్తే చాలు ఒకదానిపై ఒకటి విరుచుకుపడతాయి. కానీ కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. జాతి వైరాన్ని మరిచి ఆ రెండు మూగజీవాలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ స్నేహానికి కొత్త భాష్యం చెబుతున్నాయి. ఆ అపురూప దృశ్యాలపై ఒక లుక్కేద్దాం.." వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో ఒక అరుదైన దృశ్యం గ్రామస్తులను మంత్రముగ్ధులను చేస్తోంది. సాధారణంగా శత్రువులుగా భావించే కోతి, కుక్క ఇక్కడ ప్రాణ స్నేహితులుగా మారిపోయాయి. కుక్క మీద కోతి స్వారీ చేయడం, ఒకదానిపై ఒకటి ప్రేమగా ఆలింగనం చేసుకోవడం చూస్తుంటే.. 'స్నేహానికి కులమతాలే కాదు... జాతి భేదాలు కూడా లేవు' అని నిరూపిస్తున్నాయి. ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంతగా పెనవేసుకుపోయిన ఈ మూగజీవాల సయ్యాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ వింత స్నేహాన్ని చూసిన స్థానికులు తమ సెల్‌ఫోన్లలో బంధించి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. భేషజాలు లేకుండా కలిసి మెలిసి తిరుగుతున్న ఈ జంతువులను చూసి మనుషులు కూడా నేర్చుకోవాల్సింది చాలా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ భాష టెడ్ టాక్ పోటీలకు పెగడపల్లి చెందిన నక్కల కీర్తి ఎంపిక.

### - అభినందించిన ఎంఈఓ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు.



సూర్య, కాల్వ శ్రీరాంపూర్

పెద్దపల్లి జిల్లా పరిధిలో అప్పన్నపేట లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కాల్వ శ్రీరాంపూర్ మండలం తరపున పెగడపల్లి ఉన్నత పాఠశాల చెందిన నక్కల కీర్తి టెడ్ టాక్ అంశంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెగడపల్లి పాఠశాల కు చెందిన దండు శ్రీజ ఎనిమిదవ తరగతి విద్యార్థిని ఒలంపియాడ్ పోటీల్లో రెండవ స్థానం సాధించడం అభినందనీయం. కాగా ఈనెల 24న హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు పెద్దపల్లి జిల్లా తరపున నక్కల కీర్తి "టెడ్ టాక్ " అంశంలో పోటీ పడబోతుంది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, ఎల్టా పెద్దపెల్లి జిల్లా శాఖ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెగడపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రీ జగదీశ్వర చారి మరియు అధ్యాపకులు, గ్రామస్తులు విద్యార్థులను మరియూ గైడ్ టీచర్ గండు కృష్ణ మూర్తిని అభినందించారు.

## విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

సూర్య,రాయికల్

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు భోగి,సంక్రాంతి,కనుమ పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీవిద్యార్థులందరూ సాంప్రదాయకమైన దుస్తులను ధరించి ఆటపాటలతో,కోలాటాలతో కేరింతలు కొడుతూ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.పాఠశాల ప్రాంగణంలో గంగిరెద్దు యొక్క వివిధ రకాలైన విన్యాసాలను చూసి అందరూ మంత్రముగ్ధులయ్యారు.విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించి వారికి బహుమతులు అందజేసారు. పొలం దున్ని విత్తనాలు వేసే కార్యక్రమం,హరిదాసు వేషధారణతో హరినామ కీర్తనలను సంకీర్తన చేస్తూ ఆకట్టుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద పండుగ సంక్రాంతి అని,ఈ పండుగ సందర్భంగా రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు,గాలిపటాలు,కోడి పందాలు,కొత్త బట్టలు,చుట్టాలు,పిండివంటలతో ప్రతి ఇల్లు కళకళలాడుతుందన్నారు. 4రోజులపాటు జరిగే ఈ పండగ సంస్కృతి కి ప్రతిబింబం గా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్,అప్సర్, షారు,వెంకటేష్,రజిత, సంజన, మంజుల,శ్రీజ,ప్రవంతి,సౌజన్య, కవిత,సాయి హర్ష, మమత, నిహారిక, అనూష తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ-3 ఏరియా లో పర్యటించిన డైరెక్టర్ తిరుమల రావు



సూర్య, సెంటినరీ కాలనీ

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం.తిరుమల రావు అన్నారు. శుక్రవారం జి.యం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ తో పాటు ఇతర అధికారులతో డైరెక్టర్ తిరుమలరావు సమీక్ష సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఓసీపీ-1 డంపు పై నడుస్తున్న 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన సోలార్ ప్లాంట్ ఉత్పత్తి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ వివరించారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఇతర అధికారులు డైరెక్టర్ ని సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని, పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోలార్ జనరల్ మేనేజర్ సీతారామం, ఎస్వోటు డైరెక్టర్ వై.విజయశేఖర బాబు, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ఏరియా సర్వే ఆఫీసర్ జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయుడి కి ప్రశంస



సూర్య, రాయికల్

గత మూడు రోజులుగా కామారెడ్డి జిల్లా లోని విద్యా నికేతన్ పాఠశాలలో నిర్వహి ంచిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ప్రతిభ కనబర్చి ప్రశంస లు అందు కున్నారు. అభయ్ రాజ్ రూపొందిం చిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది.కాగా ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి,ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మ తదితరులు అభినందించారు.

## రెండో రోజు సింగరేణిలో ప్రత్యేక వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూల నిర్వహణ

- 12 స్పెషలిస్ట్ పోస్టుల కోసం హాజరైన 61 మంది అభ్యర్థులు
- రెండు రోజుల్లో మొత్తం 32 పోస్టుల ఎంపిక కోసం హాజరైన 135 మంది అభ్యర్థులు
- డైరెక్టర్ (పర్సనల్)గౌతమ్ పోట్రు సారథ్యంలో ఇంటర్వ్యూల నిర్వహణ



సూర్య, సెంటినరీ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థలోని వివిధ ఏరియా ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి శుక్రవారం రెండో రోజు కూడా ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగింది. డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు సారథ్యంలో ప్రభుత్వ వైద్య నిపుణులు ఇంటర్వ్యూ ప్యానెల్ గా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. రెండో రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టులతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల్లో కలిపి 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపిక కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నియామక ప్రక్రియ అనంతరం త్వరలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా హాస్పిటల్‌లలో వైద్య నిపుణులను కేటాయించడం జతుందని వైద్యశాఖ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున జనరల్ మేనేజర్ పర్సనల్ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఀ రిక్రూట్ మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల పాల్గొన్నారు.

## వీబీ-జీ రామ్ జీ చట్టంపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

### - వెరబెల్లి రఘునాథ్



సూర్య, కరీంనగర్

వీబీ-జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణ లభిస్తుందని, పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని నీరుగార్చడం కాదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కార్యశాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కు పెరిగాయని, గ్రామపంచాయతీలకు మరింత అధికారాలు కల్పించడంతో గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. వీబీ--జీ రామ్ జీ చట్టంపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన (ఎస్ఐఆర్) దేశంలో నిత్యం జరిగే ప్రక్రియేనని, దీనిపై కాంగ్రెస్ చేయడం అనవసర హడావుడేనన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ శక్తిని చాటి చెప్పాలని, బూత్ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శాతవాహన అభ్యాస బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఉపకులపతి



సూర్య, కరీంనగర్

శాతవాహన విశ్వవిద్యాలయంలోని అభ్యాస బాలుర వసతి గృహాన్ని ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ఈరోజు సందర్శించి విద్యార్థుల వసతులు, భోజనశాల, పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను, వారి ఆహార అలవాట్లను ప్రశ్నించి, నాణ్యమైన ఆహారం అందజేయాల్సిందిగా, రుచికరమైన వంటలు చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతి గృహ మౌలిక సదుపాయాలపై ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం విశ్వవిద్యాలయ ఇంజనీర్ ని అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో ఉపకులపతితో పాటు వసతి గృహాల చీఫ్ వార్డెన్ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, వసతి గృహ వార్డెన్లు డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ కిరణ్ వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

## ఆర్జీ--3 నూతన జీఎం కు ఘన సన్మానం



సూర్య, సెంటినరీ కాలనీ

ఆర్జీ--3 నూతన జనరల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ని సమానవాణి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని నిరుద్యోగ సమస్యపై జీఎం దృష్టికి తీసుకువెళ్తూ, ప్రభావిత యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిగా కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాన వాణి జాగృతి సెక్రటరీ సాయి వరుణ్, మట్ట వెంకటేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

### "శ్రీ ప్రగతి" పాఠశాలలో

# ఘనంగా ముందస్తు "సంక్రాంతి" వేడుకలు

**- సంస్కృతి సంప్రదాయాలకు నిలయం తెలంగాణ - పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావు పేట శ్రీ ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం





రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని పిల్లలందరికీ సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించారు. భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులు పండుగ విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన బొమ్మల కొలువు గంగిరెద్దుల ఆటలు రంగవల్లులు గొబ్బెమ్మలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి డైరెక్టర్ లు భేటీ భూమయ్య అట్ల శ్రీనివాస్ రెడ్డి తిరుపతి గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపకూడదు

**- ఎన్ ఎస్ ఎస్ శిబిరం లో జిల్లా రవాణా అధికారి రంగారావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడపకూడదని జిల్లా రవాణా అధికారి రంగారావు అన్నారు. పెద్దపల్లి మండలం లోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఐదవరోజు శిబిరంలో భాగంగా ముఖ్య అతిథులుగా జిల్లా రవాణా అధికారి రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు విచ్చేస్తారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత నిబంధనలను తప్పక పాటించాలని, రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదం వైపు నెట్టుతున్నాయని అన్నారు. నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువత చాలా మంది మద్యం తాగి మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వల్ల 60% మన ప్రాణాలు రక్షించుకోవచ్చని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని ముందు వచ్చే పెద్ద వాహనాలను ఓవర్టేక్ చేయరాదని జీబ్రా లైన్స్ గమనించి పాదాచారులను గమనిస్తూ జాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపాలని సూచించారు. ముందుగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిథులు మొక్కలు నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ. శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్, ఉపాధ్యాయులు ఆమని, కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## ఊషన్నపల్లి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**- ముగ్గుల పోటీలో గెలుపొందిన బాలికలకు బహుమతుల ప్రదానం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. 11 జంటలుగా విభజించి పోటీలు నిర్వహించగా, తోట ఆరూహి, మేడిద అద్వైతశ్రీలు ప్రథమ స్థానంలో, గాజలవేన మనూహ్య, కూస ప్రకృతి ద్వితీయ స్థానం, అనవేన వైష్ణవి, చీర రితిక తృతీయ స్థానాల్లో నిలిచారు. తోట ఆరాధ్య, మోత్కూర్ హిమస్వి, కూస హర్షిక, ముసుకు మనుశ్రీ, మంద రిషిత, కూస రితన్య, చీర రుతికలు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, తల్లిదండ్రులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు లక్ష్మ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమార్తెకు రూ. 2 వేల రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ ఉయ్యాల రాజు, గట్టు వీరస్వామి, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## కూలీలు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, ఇల్లంతకుంట**



గ్రామంలోనే కూలీ పనులు కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంను సద్వినియోగం చేసుకోవాలని వెల్జిపూర్ ఉపసర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని వెల్జాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఉపసర్పంచ్ ప్రారంభించారు. పనులు కొనసాగే ప్రదేశంలో కూలీలకు అన్నీ విధాలా వసతులు వుండేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఒకటవ వార్డు సభ్యురాలు గొల్లకోమటి మల్లవ్వ శంకర్ యాదవ్,పదవ వార్డు సభ్యుడు బొల్లారం ప్రసన్న కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ గుండ జయశ్రీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో హామీ ఇచ్చాడు

**- దహన సంస్కారాలకై డబ్బులు ఇచ్చాడు**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని ఓబులాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామిని గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాలిపెల్లి మల్లవ్వ మృతి చెందగా, దహన సంస్కారాల ఖర్చు కై సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మరెడ్డి నగదు రూ. 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరె కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్, బి ఆర్ ఏస్ గ్రామ శాఖ అధ్యక్షులు అలవాల రాజేశం, లింగారెడ్డి, రాజు, ఎల్లయ్య,అనిల్, కనకయ్య పాల్గొన్నారు.

## తిప్పాపూర్ స్కూల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ బొల్లవేణి మంజుల రమేష్ అందజేశారు. పాఠశాల వసతుల కల్పనకు కృషి చేస్తానని,విద్యార్థులకు కావాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొంటానని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పౌలు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఓడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణ్, సౌజన్య, దేవరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సామల్ల దేవరాజ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి గురించి పాఠశాలలో తీసుకునే కార్యక్రమాల గురించి సూచించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉన్న పాలకవర్గం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వార్డు సభ్యులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గంగారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా రంగవల్లులు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజారి విక్రమ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ రెడ్డి ఉపాధ్యాయులు ముంజాల హరికృష్ణ గౌడ్, బ్రహ్మం,రవి, రజిత, భాగ్యలక్ష్మ, ఫాతిమా బేగం,స్వరూప,రమాదేవి సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వర్కర్లకు గ్యాస్ సిలిండర్ స్టవ్ పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్నం భోజనం చేసే వంట వర్కర్లకు ప్రభుత్వం ద్వారా వచ్చిన గ్యాస్ సిలిండర్స్ స్టవ్‌లను వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ పోశాల శైలజ-సదానందం గౌడ్ అందజేశారు. అనంతరం సర్పంచ్ వార్డు సభ్యులను ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం,వార్డు సభ్యులు గొర్రె సుమలత-ఉదయ్ కుమార్, హేమలత, ఉల్లి రాజమణి- రమేష్, బొడ్డుపెల్లి మల్లేష్, ఉల్లి మల్లేష్, కొప్పుల సత్యం, దొడ్డిపెల్లి రాంచెంద్రం-సుగుణ, గూడేపు రాజిరెడ్డి, బొంగోని లింగయ్య, మామిడి ఐలయ్య, సుజాత, సంధ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

సీఎం కప్-2025-26 కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుండి 22 తేదీ వరకు గ్రామపంచాయతీ పరిధిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ రావు తెలిపారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ విభాగాల్లో క్రీడలు జరగనున్నాయన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనదలచుకున్న క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్లైన్‌లో ముందస్తు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయని వారికి అర్హత ఉండదని స్పష్టం చేశారు. క్రీడాకారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా సీఎం కప్-2025 అధికారిక వెబ్‌సైట్‌లో గానీ, లేదా మీసేవ కేంద్రాలు / ఆన్లైన్ సెంటర్ల ద్వారా గానీ ఈ లింకు ద్వారా https://share.google/3GanxHQoJruW2fuw4 రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఫోటో, ఆధార్ కార్డు నెంబర్, వయస్సు ఆధార పత్రం, అప్లోడ్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థాయిలోని క్రీడాకారులకు విస్తృతంగా తెలియజేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సెక్రటరీలకు, అధికారులకు తెలిపినట్లు చెప్పారు.

## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట ఆవరణలో చేపట్టిన ఒక్క మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ అధికారులను సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్టు కోఆర్డినేటర్ పాండు రంగారావు,డి ఆర్ డి ఓ రవీందర్, ఏపీఎం పల్లె లవ కుమార్ లతో సాంకేతిక వివరాలను చర్చించి, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డు సభ్యులు సొన్నైటెంకం అనిత-అన్వేష్, కొంతం సంధ్య-మధుకర్, కరుపాకాల స్వరూప-బుచ్చయ్య, కానుగంటి రాజేందర్ తదితరులు ఉన్నారు.

### గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య వీర్నపల్లి**

గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ రాకేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి లాస్య. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవి, ప్రేమ్ సాగర్, బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి నిధుల వెల్లువ

- కుల సంఘాల భవన నిర్మాణాలకు ఒక కోటి 50 లక్షలు మంజూరు
- టీయుఎఫ్ఐడిసి నిధుల నుండి 12 కోట్ల వ్యయంతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన
- ఎక్స్ టెన్షన్ ఆఫ్ పోల్స్ కింద నాలుగు కోట్ల నిధులు మంజూరు
- నగర అభివృద్ధికి 15 కోట్ల నిధులు మంజూరు
- సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు 17 కోట్ల నిధుల మంజూరుకు చర్యలు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్



**సూర్య, ధర్మపురి:**
ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని, ధర్మపురి క్షేత్ర అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో సిఎస్ఆర్, ఎస్డిఎఫ్ గ్రాంట్ల నుండి సుమారు ఒక కోటి యాభై లక్షల రూపాయలు వరకు వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేయించడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల తరపున మంత్రి లక్ష్మణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా మంత్రి స్వంత నిధుల నుండి వివిధ అభివృధి పనుల కొరకు సిఎస్ఆర్ గ్రాంట్ నుండి 50 లక్షల రూపాయలు, ఎస్డిఎఫ్ నుండి సుమారు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింద న్నారు. ఇదే కాకుండా గత రెండు సంవత్సరాల కాలంలో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి సుమారు 12 కోట్ల రూపాయలు వ్యయంతో వివిధ వార్డులలో రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందనీ తెలిపారు. వాటి నిర్మాణ పనులు కూడా చివరి దశలో ఉన్నాయన్నారు. అదే విధంగా ఎక్స్టెన్షన్ ఆఫ్ పోల్స్ కింద సుమారు 4 కోట్ల రూపాయ లను, నగర అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనీ, దానికి సంబంధిం చిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 28 లక్షల రూపాయల వ్యయంతో కేవలం పట్టణంలోనే 150 కరెంట్ పోల్స్ వేయడం జరిగిందని ఇందుస్తాన్ ఏరోనాటికల్ సంస్థ వారు కూడా ధర్మపురిలో పర్యటించి డిగ్రీ కళాశాలను నిర్మించడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. అదే విధంగా సివరెజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా 17 కోట్ల రూపాయలు నిధుల విడుదలకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ అది కూడా చివరి దశలో ఉందన్నారు. రానున్న పుష్కరాలకు కూడా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేస్తామని పట్టణంలో ఉన్న ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంలో అమృత్ పథకం కింద కూడా పనులు చేపట్టడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టెట్ పరీక్షను రద్దు చేయాలంటూ నల్ల బ్యాడ్జీలతో జాక్టో నాయకుల నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**
టెట్ పరీక్షను రద్దు చేయాలంటూ దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా సిరిసిల్ల కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనకు హాజరైన జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నారని, సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ,జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని పాఠశాలల విలీనం,మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో దాసరి రవీందర్,పాతూరి మహేందర్ రెడ్డి,పాకాల శంకర్ గౌడ్,కోల సరిత,కుమ్మరి మల్లేశం,హజ్ నాయక్, తోకల సంధ్యా రాణి,ఆకుల శ్రీహరి,తడిగొప్పుల సాంబయ్య,జింగిటి సమ్మయ్య, మిట్టపల్లి లక్ష్మి నారాయణ,వేల్పుల మంజులత,తొర్రికొండ సువర్ణ, ప్రసన్న,శ్రీలత,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## టి జె ఎఫ్ ఓ ఎ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎఫ్ఓ రవిప్రసాద్.

**సూర్య, జగిత్యాల:**
తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి ఎం రవి ప్రసాద్ ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎఫ్ఒ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రేంజ్ అధికారి పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్,అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్, ఉపాధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయక్, కోశాధికారి సాయిరాం, ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కలవచర్ల సర్పంచ్ ని సన్మానించిన ఉద్యమకారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన రేండ్ల శారద కుమార స్వామి వారి స్వగృహంలో ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన 250 గజాల స్థలం గుర్తింపు కార్డులు అలాగే జార?ండ్ లో ఇస్తున్నట్లుగా పెన్షన్ ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సర్పంచ్ రెండ్ల శారద కుమార స్వామి కు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలిమలి చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, ఆరెందల ప్రకాష్, కొండ సమ్మయ్య, తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



## గర్జనపల్లి ఎంపీపీ ఎస్ ముందస్తు సంక్రాంతి

**సూర్య, వీర్నపల్లి**
వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గర్జనపల్లి గ్రామ ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ కి పాఠశాల తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజన్ ఏఎంసి చైర్మన్ బుచ్చ శ్రావణి, గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్, ఉప సర్పంచ్ న్యాత మోహన్, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాధా, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ విమోచన, ఉపాధ్యాయ బృందం వార్డ్ మెంబర్స్ తల్లిదండ్రులు గ్రామ పెద్దలు గ్రామ కార్యదర్శి వెంకటేశ్ , అంగన్వాడి టీచర్ సుశీల , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్టా టెడ్ ఎడ్ టాక్స్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



ఇంగ్లీష్ ఒలంపియాడ్ జిల్లా స్థాయి పోటీలో హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల చెందిన వేముల వర్షిత రాష్ట్రస్థాయికి ఎంపికైంది. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ, ఎస్సీఆర్టీ తెలంగాణ ల సంయుక్త ఆధ్వర్యంలో టెడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్, తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియడ్ జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో సీనియర్ కేటగిరి టెడ్ ఎడ్ టాక్స్ విభాగంలో వేముల వర్షిత ప్రథమ స్థానాన్ని పొంది, రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. వర్షిత ఎంపిక పట్ల డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, ఎల్టా ప్రతినిధులు వినయధర్ రాజు, వేణుగోపాల చారి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మెంటర్ టీచర్ అర్చన, జవహర్ అవస్తి లను అభినందించారు.

## ఘనంగా ఫాతిమా జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, కమిటీ చైర్మన్ ఎస్కె జలీల్, ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, సాదుల రవీందర్, విష్ణుదాస్ గోపాల రావు, ఉప్పు శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య, లక్ష్మణమూర్తి, అజ్జు, ఎండి. ఖాలీద్ హుస్సేన్, వేల్పుల ప్రభాకర్, బాబా, జిలాని, ఎండి. సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పివి జిల్లా ఏర్పాటు కోసం మీనాక్ష నటరాజ్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్ష నటరాజ్ కు శుక్రవారం పివి సేవా సమితి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సైతం విజ్ఞప్తి చేశారు. పివి జిల్లా ఏర్పాటు వల్ల ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తింపు అని తూముల వెంకటరెడ్డి, బత్తుల మనోజ్ కుమార్ లు అన్నారు.



## అమ్మకు అక్షరమాలపై అవగాహన

**సూర్య, హుజురాబాద్**
మెప్మా ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలకు, ఓబిలకు అమ్మకు అక్షరమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. ప్రతి ఒక్కరిని ఏ విధంగా చదివించాలి అనే అంశంపై ఆయన వారికి వివరించారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి మల్లీశ్వరి, సిఆర్పీలు అరుణ, శోభారాణి, సిఎల్ఆర్పీ రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్టారీత్యా చర్యలు

- జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలో టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ జగిత్యాల పట్టణంలో వ్యాపార సముదాయ ప్రాంతాల్లో ఇతర షాపులలో ప్రజలకు, మూగజీవాలకు ఇతర జీవరాశులకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మంజాలు ఎవరైనా విక్రయిస్తున్నారా అని విస్తృత తనిఖీలు చేపట్టినారు. ఒకవేళ ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా ను ఎవరైనా తీసుకువచ్చి ప్రజలకు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# చైనా మాంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు

**- ఆ మాంజా విక్రయిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**
ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి చైనా మాంజాను తెప్పించే విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో చైనా మాంజా అమ్మకాలు, నిల్వలు, రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. చైనా మాంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్రంగా గాయపడడమే కాకుండా, ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్న దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రత్యేక పోలీసు బృందాలు మార్కెట్లు, దుకాణాలు, గోదాములు, రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు. చైనా మాంజ తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా ను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మాంజాను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని సీపీ చెప్పారు.

## జగిత్యాల లో అగ్రవర్ణాల రాజ్యం నడుస్తుంది

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం భవనంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ,- జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ 1,లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర లో భాగంగా జగిత్యాల లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో గత కొన్ని దశాబ్దాలుగా అగ్రవర్ణాల అధిపత్యము నడుస్తుంది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వెలుమ దొరల రాజ్యమే ఉంది. వీరికి ప్రత్యా మ్నాయంగా రెడ్డిలు ఉన్నారు. అంతేకానీ బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారు ఎవరూ లేరు. ఎవరైనా బడుగు బలహీన వర్గాల వారు అధికారంలో ఉన్న వారు మళ్లీ అగ్రవర్ణాల వారికి కిందే ఉండాలి. వెలుమల రాజ్యంలో జగిత్యాల జిల్లా కేంద్రం నడిబొడ్డున ఉన్న యావర్ రోడ్డు విస్తీర్ణం చిన్నగా ఉంది. అదే గ్రామీణ ప్రాంతమైన బుగ్గారం లో రోడ్లు చాలా విశాలంగా ఉన్నాయి కానీ అక్కడ కనీస ఆసుపత్రి వసతులు కూడా లేవు. ఒక చిన్న గదిలో పల్లె దావకాన లాంటిది ఒకటి ఉంది కనీస సదుపా యాలు కూడా లేని పరిస్థితి మన ప్రాంతంలో ఇంకా ఉండడం బాధాకరం దీనంతటికీ కారణం అగ్రవర్ణాల ఆధిపత్యమే ఓట్ల పరంగా చూసుకున్నట్ల యితే బడుగు బలహీన వర్గాల సంఖ్య ఎక్కువగా ఉన్న అధికారం మాత్రం వారి చేతుల్లో ఉండడం మన దౌర్భాగ్యం. చైనా లాంటి దేశాల్లో మహిళలు కంప్యూటర్లు తయారు చేస్తుంటే జగిత్యాలలో మహిళలు మాత్రం ఇంకా బీడీలు చుడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శ్రీకాంత్, శివ, అస్రఫ్, ఉపేందర్, కొటేష్, పాల్గొన్నారు

## రక్షణ కంచె లు రక్షంచేది ఎవరు..?

**- రోడ్డు రైలింగ్ పట్టీలు ఉడదీసిన దుండగులు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ప్రమాదాల నివారణ కోసం రోడ్డు మూల మలుపుల వద్ద రక్షణగా ఇనుప రైలింగ్ ఏర్పాటు చేశారు. ఇవి డ్రైవర్లు అప్రమత్తంగా ఉండటానికి ఉపయోగపడతాయి. అంతేకాక వాహనాలు రోడ్డు మీద నుంచి ప్రక్కకు వెళ్లకుండా నిరోధిస్తాయి. ఇలాంటిది రైలింగ్ మండలం లోని బొంపల్లి గ్రామం మూల మలుపుల వద్ద ఏర్పాటు చేశారు. కాని వాటిని కొందరు దుండగులు వాటిని చోరీ చేసేందుకు వాటిని విడదీసి పెట్టారు. అటుగా వెళ్ళే ప్రజలు రక్షణ గా ఉండే రక్షణ కంచె ను రక్షంచేది ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటన లు జరగకుండా వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యక్తిపై దాడి కేసులో నిందితుడిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు - వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి**

**సూర్య బోయినపల్లి**

వ్యక్తిపై దాడి కేసులో నిందితుడిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి తెలిపారు. ఈసందర్భంగా వేములవాడ ఏఎస్పీ మాట్లాడుతూ...బోయినపల్లి మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన గండి శ్రీధర్ s/o పోచయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన సావనపెల్లి శశి ప్రీతమ్ s/o వెంకటేష్ పై తేదీ 07.01.2026 రోజున బోయిన్‌పల్లి మండలం దేశాయిపల్లి శివారులో కత్తితో దాడి చేయగా బాధితుడికి రక్తగాయాలు కావడం జరిగింది. శశి ప్రీతమ్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా గండి శ్రీధర్ ని నర్సింగాపూర్ గ్రామ శివారులో ఉన్నాడన్న నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తి, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీపై మెగా సంస్థ అవగాహన సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీపై మెగా సంస్థ అవగాహన సదస్సు నిర్వహించింది. జాతీయ రోడ్ సేఫ్టీ మాసాన్ని పురస్కరించుకుని మెగా ఇంజనీరింగ్ ఇండియా లిమిటెడ్ నిర్వహించిన అవగాహన సదస్సులో రోడ్ సేఫ్టీ నిపుణులు ఈసరి సూర్య ప్రకాశ్ రెడ్డి హాజరై ప్రజెంటేషన్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలు, దీని వల్ల జరిగే అనర్థాలు, తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు, ఆర్థిక నష్టం, కుటుంబాలు ఇబ్బంది పడడం లాంటివి ఫిగర్స్ తో సహా విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ప్రపంచంలోనే రోడ్డు ప్రమాదాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉందని విద్యార్థులకు కనువిప్పు కలిగించారు. ఇటీవలనే కళాశాలలో చదువుతున్న మెకానికల్ ఫైనలియర్ విద్యార్థి విఘ్నేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని వాపోయారు. అనంతరం విద్యార్థులతో రోడ్ సేఫ్టీపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్స్ ఇంజనీర్ కోటేశ్వర రావు, మెటీరియల్ ఇంజనీర్ టి.వెంకటేశ్వర్లు, సీనియర్ ఇంజనీర్ భీమ్లేష్, సేఫ్టీ ఇంజనీర్ బ్రహ్మ ప్రేమానంద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రత్తయ్య, వినేశ్, శ్రీనివాస్, అశోక్, దీపక్, చౌరేషియా, సతీష్, భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 జిఎం ను సన్మానించిన సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం ఆర్జీ- 3, నూతన జిఎం గా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ రావు ను, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిఎం కార్యాలయంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా లైజన్ ఆఫీసర్ గడి పెల్లి మహేష్, ఎస్సీ, ఎస్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, నాయకులు, గంగారపు వెంకటేశ్వర్లు, బూడిద సమ్మయ్య, పాల్గొన్నారు.



## నీటి కొరత తీర్చిన సర్పంచ్

**- కృతజ్ఞతలు తెలిపిన హమాలీలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మరమ్మతులకు నోచుకోని చేతి బోరును రిపేరు చేయించి స్థానికుల నీటి కష్టాలు తీర్చడంతో సర్పంచ్ కు స్థానికులు, హమాలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో చేతి పంపు గత కొద్దీ రోజులుగా మరమ్మతులకు నోచుకోక పనిచేయడం లేదు. దీంతో స్థానికులు నీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ బాల్ రెడ్డి తమ స్వంత ఖర్చులతో చేతి బోరు మరమ్మతులు చేయించారు. దీంతో స్థానిక హమాలీ సంఘం వారు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ ఉదయ్ కుమార్**

**సూర్య ఎండ పల్లి**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఉమ్మడి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై ఉమ్మడివెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని దుకాణదారులకు తెలియజేశారు. అలాగే, ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయికి ఒలంపియాడ్ కు మోడల్ విద్యార్థినిలు ఎంపిక.

**సూర్య రామడుగు**




ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ సమ క్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చిన జిల్లా స్థాయి ఒలంపియాడ్ టెడ్ టాక్ పోటీలలో రామడుగు మోడల్ పాఠశాల విద్యార్థులు శరణ్య శివప్రియలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థుల విజయం పట్ల రామడుగు సర్పంచ్ మోయిజ్ గైడ్ టీచర్ నాగరాజు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి శ్రీనివాస్ డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ మొండయ్య ఏల్టా టీఈ ప్రతినిధులు వినయ్ రాజు శ్రీనివాస్, వేణుగోపాల చారి ఇంగ్లీష్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## చైనా మాంజ విక్రయాల పై కఠిన చర్యలు తీసుకోవాలి..

**- బిఆర్ఎస్ నాయకుడు, న్యాయవాది ఆకుల ప్రవీణ్.**

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలో చైనా మాంజల వాడకం వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు 19వార్డు ఇంచార్జి, న్యాయవాది ఆకుల ప్రవీణ్ డిమాండ్ చేశారు. నిషేధిత చైనా మాంజల విక్రయాలు కొనసాగుతుండటమే ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. మున్సిపల్ ,రెవెన్యూ పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి షాపులు, గోదాముల్లో తనిఖీలు చేపట్టి అక్రమంగా మాంజలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా ఇంకా ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అలాగే పట్టణంలో ఇటీవల జరిగిన చైనా మాంజ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీహాస్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం నాశనం చేసుకోవద్దు

**- డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, అలాగే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన లో భాగంగా - సే నో డ్రగ్ అనే నినాదం తో శుక్రవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని




సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డిసిపి తెలిపారు. సైబర్ నేరాలపై డీసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేరగాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈ-మెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం ఉండాలని, తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్కిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్సై కొట్టే ప్రసాద్, బంజారా ప్రవచనకర్త ఎస్ పి.నాయక్, ఏఎస్ఐ బాలాజీ నాయక్, సిబ్బంది జంగిలి రమేష్ , దాసి సతీష్, శ్రీనివాస్, ఎండి.పసియోద్దీన్, మండల ప్రజలు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క - సారలమ్మ జాతర ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలి

**- పటిష్ట బందోబస్తు - ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక:(9)**

వీణవంక మండలంలో రానున్న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి తెలిపారు. శుక్రవారం ఆయన సమ్మక్క-సారలమ్మ గద్దెలను పరిశీలించి మాట్లాడుతూ జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జాతరను భక్తిశ్రద్ధలతో, చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం, అల్లర్లు సృష్టించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, మహిళలు, భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు, హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షతంగా, విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి..కాంగ్రెస్ నాయకులు షేక్ ముఖీమ్.

**సూర్య, మెట్‌పల్లి:-**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ ముఖిమ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాస పార్టీ కార్యాలయంలో స్థానిక పార్టీ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజా సొమ్మును ఇష్టానుసారంగా దోచుకున్నారని మండిపడ్డారు. 12వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ దాటికి తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, నల్లల సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిషన్ భగీరథ త్రాగునీటి పథకం అప్పటి పాలకులు, కాంట్రాక్టర్లకు కాసుల పథకంగా మారిందని, దాంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ధ్వజమెత్తారు. అవినీతికి కేరాఫ్ గా నిలిచిన గత వార్డ్ కౌన్సిలర్లను ఓడించి అభివృద్ధికి పట్టం కడదామని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు, టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ లు బలపరిచిన అభ్యర్థిని వార్డు ప్రజలు గెలిపించాలని కోరారు. తన ఆధ్వర్యంలో శనివారం 12వ వార్డుకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నర్సింగరావు కరంచంద్ ల సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ ఎంపి యూపీఎస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పల్లె సంస్కృతి ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణాన్ని ముగ్గులతో అలంకరించి, భోగి మంటలు వేసి వేడుకలను ప్రారంభించారు. ?ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, మండల విద్యాధికారిణి శోభారాణి, ఘన్ముకుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. అతిథులు భోగి మంటలు వెలిగించి, గాలిపటాలు ఎగురవేసి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాలలోని ఇద్దరు నిరుపేద విద్యార్థులకు సర్పంచ్ శ్రీకాంత్, ఎంఈఓ శోభారాణి చేతుల మీదుగా ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను విద్యాశాఖ అధికారులు శోభారాణి, శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ?ఈ కార్యక్రమం విజయవంతం కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రజిత, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు రాధమ్మ, సమ్మక్క, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గల సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిపించారు. దీనిలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతలో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకు భోగి పళ్ళ స్నానం చేయించారు. విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు యాభై మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి రూ. 1,116/-.లు, ద్వితీయ బహుమతి రూ.516/-, తృతీయ బహుమతి రూ.316/- లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు రూ.116/- లని ముఖ్య అతిథులుగా విచ్చేసిన బేగంపేట సర్పంచ్ మంథని చంటి పటేల్ చే ప్రధానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి, ఇంచార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 30 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



లఘు చిత్రాల నటులు, దర్శకులు, నిరీక్షణ న్యూస్ నిర్వాహకులు చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా రియల్ ఎస్టేట్ అండ్ హెల్త్ అడ్వైజర్ దేవి లక్ష్మ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కన్నాల గ్రామంలోని మొదటి వార్డులోని పేదలకు 30 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మ నర్సయ్య మాట్లాడుతూ గోదావరిఖనికి చెందిన చంద్రపాల్ సింగరేణి ఉద్యోగిగా, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా, లఘు చిత్రాల నటుడిగా, దర్శకుడిగా, అవసరానికి తన వంతుగా సాయమందించే వ్యక్తిగా చాలామందిలో స్ఫూర్తి నింపే వ్యక్తి అని అన్నారు. ఆయన పెళ్లి రోజున సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామపంచాయతీ 1వ వార్డు మెంబర్ బుజ్జక్క అలియాస్ కాసర్ల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ లాల్ సింగ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తీట్ల మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుండే పిల్లలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి

**- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**

**సూర్య, హుజురాబాద్**



రేపటి భారతదేశంలో రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తగ్గాలంటే బాల్యం నుండే పిల్లలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించాలని హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్ లో రోడ్డు భద్రత నియమాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ప్రయాణికుల భద్రత కోసం రోడ్డు రవాణా శాఖ అనేక సిగ్నల్స్ ఏర్పాటు చేసిందని, వాటి గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. పాదచారుల భద్రత కోసం జీబ్రా క్రాసింగ్ లు ఉంటాయని, వాటిని ఉపయోగించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. రోడ్డు పక్కన అనేక రకాల బోర్డులు ఉంటాయని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని "ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ" వంటి నియమాలు పాటించాలని అన్నారు. పాదచారులు ఫుట్‌పాత్‌లను వాడాలని, సెల్ ఫోన్ వాడకం, హడావిడిని తగ్గించి, రాత్రిపూట లైట్ వాడాలని అన్నారు. డ్రైవర్లు పాదచారులను గౌరవించాలని, వాహనాలు లేనప్పుడు మాత్రమే రోడ్డు దాటాలని, రోడ్డు దాటే ముందు ఎప్పుడూ ఎడమ, కుడి, మళ్ళీ ఎడమ వైపు చూసి, వాహనాలతో కంటి సంబంధం ఏర్పరచుకొని దాటాలని అన్నారు. ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత, ఫుట్‌పాత్‌లు ఉన్నచోట వాటిని వాడాలని అన్నారు. ఫుట్‌పాత్ లు లేకపోతే రోడ్డుకు కుడివైపున నడవాలని అన్నారు. 12 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్దలు సహాయం చేయాలని, ట్రాఫిక్ నియమాలపై వారికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ బి. సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.